# వాస్తవం

డెయిలీ. కామ్

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

గురువారం 6.08.2026

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి (కె.ఆర్)



జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం

Red 914/2015

జర్నలిస్ట్స్ సంక్షేమమే పరమావధిగా

జర్నలిస్ట్స్ హక్కుల కోసం....

వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...

సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం:: 9618616110


## యువత, విద్యార్థుల ఆందోళనలపై సంయమనంతో వ్యవహరించాలి

**సుప్రీంకోర్టు సూచన**



13లో..

విద్యార్థులు, యువత ఆందోళనలు చేస్తున్నప్పుడు, అవి ఉద్రిక్తంగా మారినప్పుడు వారిపై దూకుడుగా వ్యవహరించి, అణిచివేసే బదులు సంయమనంతో వ్యవహరించాలని సుప్రీంకోర్టు భద్రతా బలగాలకు సూచించింది.

### ప్రజల భద్రతను బలోపేతం చేయడమే లక్ష్యం

# డయల్ 112 ప్రారంభం

- అందుబాటులోకి 18 రకాల సేవలు
- డ్రోన్ టీమ్‌ను సైతం ఏర్పాటు చేస్తాం
- టెక్నాలజీ పోలీసింగ్‌ను అమల్లోకి తెస్తాం

13లో..

**తెలంగాణ రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్**



తెలంగాణలో డయల్ 112 సేవలను రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడారు. డయల్ 112 ద్వారా 18 రకాల సేవలు అందుబాటులోకి వస్తాయని వెల్లడించారు.

### ప్రధాని మోదీకి క్షమాపణ చెప్పిన

## మెటా సీఈఓ జుకర్‌బర్గ్



**న్యూఢిల్లీ:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి సంబంధించిన వీడియో తొలగింపుపై మెటా దిగొచ్చింది. ఈ మేరకు మెటా సీఈఓ మార్క్ జుకర్‌బర్గ్.. ప్రధాని మోదీకి క్షమాపణలు చెప్పారు. సీఎస్ఏఎమ్, డీప్‌ఫేక్ కంటెంట్ వ్యాప్తిపై విచారం వ్యక్తం చేసిన మెటా.. కొన్ని రకాల కంటెంట్‌ను బూస్ట్ చేయడానికి భారీగా డబ్బులు తీసుకున్నట్టు అంగీకరించింది. అంతే కాకుండా తమ ఫ్లాట్‌ఫామ్ నిర్వహణలో జరిగిన పొరపాట్లను కూడా అంగీకరించింది మెటా. కాగా.. ప్రధాని మోదీకి సంబంధించిన జులై 23 నాటి వీడియోను తొలగించడానికి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని మెటాను పార్లమెంటరీ కమిటీ బుధవారం ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ ఘటనకు సంబంధించి బాధ్యులపై చర్యలు తీసుకోవడం సహా బహిరంగంగా క్షమాపణ చెప్పాలని మూడు రోజుల అల్టిమేటం జారీ చేసింది. ఈ మేరకు దిగొచ్చిన మెటా.. మోదీని క్షమాపణలు చెప్పింది.

### ప్రధాని మోదీని దూషిస్తే.. బీజేపీ రాష్ట్రాల్లో ఒక్క కేసైనా పెట్టారా?

# తెలంగాణలో మేం కేసు పెట్టాం

- అధికారుల బదిలీ.. సీఎం విచక్షణాధికారం
- చట్టానికి లోబడే డీసీపీ బదిలీ జరిగింది
- పనిలేని నాయకులే విమర్శలు చేస్తున్నారు
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు
- తుమ్మిడిహెట్టి ఎత్తు పెంపునకు అనుమతులు ఇప్పించండి..
- పెంపుతో మహారాష్ట్రలో ముంపు ప్రభావం పెద్దగా ఉండదు
- మహారాష్ట్రతో సమావేశం ఏర్పాటు చేయండి
- జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు సీఎం వినతి
- పాలమూరు, సీతమ్మసాగర్, డిండికి పర్యావరణ అనుమతులివ్వండి
- కేంద్ర మంత్రి భూపేందర్‌కు రేవంత్ విజ్ఞప్తి

**న్యూఢిల్లీ, ఆగస్టు 5 :** ప్రధాని నరేంద్రమోదీని, ఆయన తల్లిని సోషల్ మీడియాలో అసభ్యకరంగా దూషించిన ఘటనలపై బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఒక్క కేసైనా నమోదు చేశారా? అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. కానీ, తెలంగాణలో తాము కేసు పెట్టామని తెలిపారు. బుధవారం ఢిల్లీలో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌ను ఆయన కార్యాలయంలో కలిసి బయటికి వస్తుండగా.. మీడియా అడిగిన ప్రశ్నలకు రేవంత్‌రెడ్డి బదులిచ్చారు. ప్రధాని నరేంద్రమోదీపై అనుచిత వ్యాఖ్యల నేపథ్యంలో తెలంగాణలో కేసు నమోదు చేసిన డీసీపీని బదిలీ చేయడంపై స్పందిస్తూ.. తమ ప్రభుత్వం చట్టానికి లోబడే ముందుకెళుతోందని చెప్పారు. వచ్చిన ఫిర్యాదు ఆధారంగానే పోలీసులు కేసు నమోదు చేసి చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు. అధికారులను బదిలీ చేయడమనేది ముఖ్యమంత్రికి ఉన్న విచక్షణాధికారమని, అది రాజ్యాంగం కల్పించిన బాధ్యతల్లో ఒకటని అన్నారు. అయితే, ఈ కేసు వ్యవహారంలో ఒక డీఎస్పీ బదిలీపై ఢిల్లీలో ఉన్న కొందరు పనీపాటా లేని నాయకులు విమర్శలు చేస్తున్నారని సీఎం మండిపడ్డారు. విద్యార్థులను, ఇతర పార్టీల నాయకులను బీజేపీ నేతలు అత్యంత అసభ్యకరమైన, పరుష పదజాలంతో దూషిస్తున్నారని తప్పుబట్టారు. మరోవైపు ప్రాణహిత నదిపై తుమ్మిడిహెట్టి బ్యారేజీ ఎత్తు పెంపునకు మహారాష్ట్ర నుంచి అనుమతులు ఇప్పించాలని కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌కు సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. బ్యారేజీ ఎత్తు పెంపుతో మహారాష్ట్రలో ముంపు ప్రభావం పెద్దగా ఉండదని తెలిపారు. బుధవారం కేంద్ర మంత్రితో ఆయన కార్యాలయంలో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డితో కలిసి రేవంత్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు ప్రాధాన్యం, ప్రాజెక్టుకు అనుమతులు కోరుతూ ప్రధానమంత్రికి తాను రాసిన లేఖ, దానికి ప్రధానమంత్రి కార్యాలయం స్పందించి జలశక్తికి పంపిన లేఖ విషయాన్ని సీఎం ప్రస్తావించారు. తుమ్మిడిహెట్టి వద్ద 148 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మాణానికి గతంలోనే తెలంగాణ, మహారాష్ట్ర మధ్య ఒప్పందం కుదిరిన విషయాన్ని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ వద్ద సీఎం రేవంత్‌రెడ్డి గుర్తు చేశారు. 148 మీటర్ల నుంచి 152 మీటర్ల వరకు ఎత్తుతో బ్యారేజీ నిర్మించే అంశంపై పుణెలోని సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ సెంటర్(సీడబ్ల్యూపీఆర్ఎస్) అధ్యయనం చేసిందని తెలిపారు. ఈ అధ్యయనం ప్రకారం.. 148 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మించినా, 152 మీటర్ల ఎత్తులో నిర్మించినా ముంపులో పెద్దగా తేడా ఉండదని స్పష్టమైనట్లు వివరించారు. పైగా, ముంపులోనూ 50 శాతం నదీ గర్భం (రివర్ బెడ్)లోనే ఉంటుందన్నారు. 148 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మాణం చేపడితే.. గ్రావిటీ ద్వారా కావాల్సినంత నీరు సరఫరా చేయలేమని, అందుకే 150 నుంచి 152 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మాణానికి మహారాష్ట్రను ఒప్పించాలని కేంద్రమంత్రిని కోరారు. దాంతో గ్రావిటీ ద్వారానే నీటి సరఫరాకు అవకాశం ఉంటుందని, అప్పుడు విద్యుత్ వినియోగ భారం కూడా ఉండదని అన్నారు. ఈ అంశంపై సాధ్యమైనంత త్వరగా తెలంగాణ, మహారాష్ట్రల మధ్య సమావేశం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీంతో.. ప్రధానమంత్రి కార్యాలయం నుంచి తమకు లేఖ అందిందని, ఈ అంశంపై తొలుత సీడబ్ల్యూసీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి.. తెలంగాణ, మహారాష్ట్ర స్థాయి అధికారులతో చర్చల ప్రక్రియ ప్రారంభిస్తామని పాటిల్ చెప్పారు. ఆ తర్వాత రెండు రాష్ట్రాల నీటి పారుదల శాఖ మంత్రుల సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. పాలమూరు-రంగారెడ్డి, గౌరవెల్లి, సీతమ్మసాగర్, డిండి ప్రాజెక్టులకు సత్వరమే పర్యావరణ అనుమతులు ఇవ్వాలని కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్‌కు సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. బుధవారం రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డితో కలిసి పార్లమెంట్‌లో కేంద్రమంత్రిని రేవంత్ కలిశారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం పాలమూరు ప్రాజెక్టుపై రూ.36,437 కోట్లు, డిండి ఎత్తిపోతలపై రూ.3,187 కోట్లు, సీతమ్మ సాగర్‌పై రూ.1,835 కోట్లు, గౌరవెల్లి ప్రాజెక్టుపై రూ.1,350 కోట్ల నిధులు వ్యయం చేసినట్లు వివరించారు. అనుమతులు ఇవ్వక పోవడంతో పనులు నిలిచిపోయాయని, దీంతో ప్రాజెక్టుల వ్యయం పెరుగుతోందని అన్నారు. ముఖ్యమంత్రి వెంట ఎంపీలు మల్లు రవి, వేం నరేందర్ రెడ్డి, రఘురాంరెడ్డి, బలరాం నాయక్, వంశీకృష్ణ, అనిల్‌కుమార్ యాదవ్, కడియం కావ్య, ఢిల్లీలోని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి జితేందర్‌రెడ్డి, రాష్ట్ర నీటి పారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్ పాల్గొన్నారు.



## పూర్తిస్థాయి రాజకీయ పార్టీగా మారం

- ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చే
- ప్రెషర్ గ్రూప్‌గా కొనసాగుతాం
- క్లారిటీ ఇచ్చిన సీజేపీ అభిజీత్ దీప్కే

**ఢిల్లీ:** నీట్ పేపర్ లీక్‌పై దేశవ్యాప్త ఉద్యమానికి నాయకత్వం వహించిన కాక్రోజ్ జనతా పార్టీ (సీజేపీ) రాజకీయ ఆరంగేట్రంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఈ విషయమై సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే తాజాగా క్లారిటీ ఇచ్చారు. పూర్తిస్థాయి రాజకీయ పార్టీగా మారే ఉద్దేశం తమకు లేదని బుధవారం స్పష్టం చేశారు. నేరుగా ఎన్నికల బరిలోకి దిగే కంటే ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చే ప్రెషర్ గ్రూప్‌గా కొనసాగుతామని పేర్కొన్నారు. మహారాష్ట్రలో తన మద్దతుదారులను ఉద్దేశిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. 'ప్రస్తుతానికి సీజేపీ ప్రెషర్ గ్రూప్‌గా కొనసాగుతుంది. భారత్‌కు ఇలాంటి వాటి అవసరం ఉంది' అని అన్నారు. అంతకుముందు, సీజేపీ టాప్ నాయకత్వం ఛత్రపతి శంభాజీ నగర్‌లో సమావేశమై భవిష్యత్ కార్యాచరణపై చర్చించింది. ఈ నేపథ్యంలో సీజేపీ రాజకీయ ఆరంగేట్రం చేయొచ్చన్న అంచనాలు వచ్చాయి. వీటిని ఖండిస్తూ దీప్కే తాజాగా వివరణ ఇచ్చారు. దేశవ్యాప్తంగా తమ జెన్ జీ మద్దతుదారుల సలహాలు తీసుకున్నాకే తమ దీర్ఘకాలిక ప్రణాళికపై చర్యలు తీసుకుంటామని దీప్కే గతంలో పలు సందర్భాల్లో చెప్పారు. మొదట ఆన్‌లైన్ ఉద్యమంగా ప్రారంభమైన సీజేపీ ఆ తరువాత పేపర్ లీక్‌పై



న్యూఢిల్లీలో క్షేత్రస్థాయిలో నిరసనకు దిగిన విషయం తెలిసిందే.

## చంద్రుడిని ఢీకొన్న 4 టన్నుల బరువు ఉన్న స్పేస్‌ఎక్స్ రాకెట్ శకలం

వివరాలు...13లో..

# నేటి నుంచే ఎఫ్ఎఫ్ఎస్ యాప్ ద్వారా ఎరువుల విక్రయాలు

**రైతులు సద్వినియోగం చేసుకోవాలి**

**వ్యవసాయ అధికారి వేల్పుల పూజ**

**వాస్తవం : హుస్నాబాద్ :**

రైతులు ఎరువుల కోసం దుకాణాల వద్ద క్యూ లైన్లలో నిలబడకుండా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఎఫ్ఎఫ్ఎస్ ( ఫ్రేమ్ వర్క్ ఫర్ ఫర్టిలైజర్ సేల్) ప్రవేశపెట్టిందని, దీని ద్వారా యాప్ లోనే బుక్ చేసుకునే సౌకర్యం కల్పించిందని, దీనిని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ అధికారి వేల్పుల పూజ సూచించారు. నూతనంగా ప్రవేశపెట్టిన యాప్‌కు సంబంధించి బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు.రైతులు యూరియాతో పాటు అన్ని రకాల కాంప్లెక్స్ ఎరువులను సైతం మొబైల్ యాప్ ద్వారా ముందస్తుగా బుక్ చేసుకోవాల్సి ఉంటుంద న్నారు. ఎఫ్ఎఫ్ఎస్ యాప్ ద్వారా ఎరువుల బుకింగ్ విధానం ఆగస్టు 6 నుండి రాష్ట్రవ్యాప్తంగా అమల్లోకి వస్తుందన్నారు. కాగా గతంలో ప్రవేశపెట్టిన పాత ఎరువుల విక్రయ యాప్ ద్వారా ఆగస్టు 5 సాయంత్రం గం. 5 వరకు మాత్రమే విక్రయాలు జరుగు తాయి అన్నారు. ఇకపై యూరియా, డీఏపీ, కాంప్లెక్స్, ఎంఒపి అన్ని ఎరువులు ఎఫ్ఎఫ్ఎస్ యాప్ ద్వారా మాత్రమే విక్రయించబడతాయని, ఈ యాప్‌ను రైతులు ప్లే స్టోర్ నుండి డౌన్లోడ్ చేసుకోవాలని తెలిపారు. ఫార్మర్ ఐడి ఉన్న రైతులు ఫార్మర్ ఐడి లేదా ఆధార్ ద్వారా గాని, ఫార్మర్ ఐడి లేని రైతులు ఆధార ద్వారా నమోదు చేసుకో వచ్చని తెలియజేశారు. ఆధార్‌కు అనుసంధానమైన మొబైల్ నెంబర్ తప్పనిసరిగా పనిచేసే స్థితిలో ఉండాలని, భూమి, పంట, అవసరమైన ఎరువుల వివరాలను ఈ యాప్‌లో నమోదు చేయాలన్నారు. నమోదు పూర్తయిన తర్వాత



క్యూఆర్ కోడ్ లేదా టోకెన్ జారీ చేయబడుతుందని, ఆ క్యూఆర్ కోడ్‌ను ఎరువుల డీలర్ వద్ద చూపించి రైతులు ఎరువులు పొందవచ్చని పేర్కొ న్నారు. అందువల్ల రైతులు సూచనలు తప్పకుండా పాటించి తమ ఆధార్, మొబైల్ నెంబర్, భూమి, పంట వివరాలను సిద్ధంగా ఉంచుకొని సమీప ఎరువుల విక్రయ కేంద్రం లేదా వ్యవసాయ శాఖ సిబ్బంది సహాయంతో నమోదు చేసుకోవాలని వ్యవసాయ అధికారి పూజ రైతులను కోరారు.

# ఆపదలో అండగా నిలిచిన మంత్రి శ్రీధర్ బాబు

**- దేవరాంపల్లి యువకుడి చికిత్సకు సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.2.50 లక్షల ఎల్ఓసీ మంజూరు**



**వాస్తవం : కాటారం**

తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద యువకుడికి రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కొండంత అండగా నిలిచారు. ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా రూ.2.50 లక్షల విలువైన ఎల్ఓసీ మంజూరు చేయించి తన ఉదారతను చాటుకున్నారు. కాటారం మండలం దేవరాంపల్లికి చెందిన చీమల సాయిరాజ్ తీవ్ర అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. పేద కుటుంబం కావడంతో ఆస్పత్రి ఖర్చుల నిమిత్తం సాయం అందించాలని కుటుంబ సభ్యులు మంత్రి శ్రీధర్ బాబును వేడుకున్నారు. బాధితుడి పరిస్థితిపై తక్షణమే స్పందించిన మంత్రి, సీఎంఆర్ఎఫ్ నుంచి రూ.2,50,000 ఎల్ఓసీ మంజూరు చేయించారు.బుధవారం హైదరాబాద్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆస్పత్రి సహాయకులు ఈ ఎల్ఓసీ పత్రాన్ని సాయిరాజ్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆపద కాలంలో తక్షణమే స్పందించి రూ. 2.50 లక్షల సాయం అందించి ఆదుకున్న మంత్రి శ్రీధర్ బాబుకు సాయిరాజ్ కుటుంబీకులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# మద్దులపల్లిలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు

**-తల్లిపాలే శిశువుకు అమృతం**

**సర్పంచ్ గుండెపు రమేష్**

**వాస్తవం : కాటారం**

తల్లిపాలు అమృతంతో సమానం.. అది బిడ్డకు ప్రాణరక్ష కవచం' అని మద్దులపల్లి సర్పంచ్ గుండెపు రమేష్ అన్నారు. కాటారం మండలం మద్దులపల్లి గ్రామంలో సిడిపిఓ రాధిక ఆదేశాలతో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. తల్లిపాలు బిడ్డకు వృద్ధాప్యం వరకు తిరుగులేని రోగ నిరోధక శక్తిని ప్రసాదిస్తాయని తెలిపారు.అనంతరం ఐసీడీఎస్ సూపర్ వైజర్



శివరాణి మాట్లాడుతూ.. బిడ్డ జన్మించిన వెంటనే పట్టే ముర్రుపాలు సంపూర్ణ ఆరోగ్యాన్ని ఇస్తాయన్నారు. ఆరు నెలల పాటు కేవలం తల్లిపాలే పట్టాలని, ఆ తర్వాతే నాణ్యమైన అను బంధ ఆహారాన్ని అందించాలని సూచిం చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పాదె రమేష్, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, పాఠశాల ఉపాధ్యాయుడు వేణుగోపాల్, వార్డు సభ్యురాలు పోశక్క, అంగన్‌వాడీ టీచర్ స్వరూపతో పాటు గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

# రాజనాల వాడలో బోనమెత్తిన నల్లాల ఓదెలు



**వాస్తవం : మందమర్రి:**

మంచిర్యాల జిల్లా, మందమర్రి పట్టణంలో పాత బస్టాండ్ ప్రాంతంలోని రాజనాలవాడ, మేకల మార్కెట్‌లో నిర్వహించిన ఆషాఢమాసం బోనాల జాతర కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చెన్నూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు నల్లాల ఓదెలు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా.. అమ్మవారికి బోనం సమర్పించి పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా నల్లాల ఓదెలు మాట్లాడుతూ.. అమ్మవారి కృపతో రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అనంతరం స్థానిక ప్రజలను కలుసుకుని వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సొతుకు సుదర్శన్, కార్యకర్తలు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

# పొనూర్ గ్రామాన్ని నరకంగా మార్చిన బర్రెల మంద

**అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం**

**వాస్తవం : జైపూర్**

మండలంలోని పొనూర్ గ్రామ నడిబొడ్డున గత కొంతకాలంగా ఏర్పాటు చేసిన బర్రెల మంద కారణంగా స్థానిక ప్రజల జీవనం పూర్తిగా అస్తవ్యస్తమైంది. రోజుకు వందలాది బర్రెలు గ్రామ మధ్యలోనే మేతకు, నీడకు చేరడంతో పశువుల పేడ, మూత్రం పెద్ద ఎత్తున పేరుకుపోతోంది. దీంతో గ్రామమంతా తీవ్ర దుర్గంధం వ్యాపిస్తోంది. మురికినీరు గుంటల్లో నిలిచిపోవడంతో దోమలు, ఈగలు, ఇతర విషకీటకాలు విపరీతంగా వృద్ధి చెందుతున్నాయి. ఈ పరిస్థితి కారణంగా గ్రామంలోని చిన్నపిల్లలు, వృద్ధులు తీవ్రమైన జ్వరాలు, చర్మవ్యాధులు, కడుపు సంబంధిత సమస్యల బారిన పడుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి రోజూ పదుల సంఖ్యలో రోగులు వెళ్తున్నప్పటికీ సమస్యకు మూలం మాత్రం



పరిష్కారం కావడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంటి ముందు నిలబడాలంటేనే ఉక్కిరిబిక్కిరి అవుతోంది. రాత్రుళ్లు దోమల బాధతో నిద్ర కూడా పట్టడం లేదు" అని ఓ గ్రామ మహిళ కన్నీటి పర్యంతమైంది.ఈ తీవ్ర సమస్యపై గ్రామ పంచాయతీ కార్యదర్శికి పలుమార్లు వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ, అధికారుల నుండి ఎటువంటి స్పందన గానీ, చర్యలు గానీ లేకపోవడంతో పొనూర్ వాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బర్రెల యజ మానులు కూడా గ్రామంలోనే పశువులను ఉంచి వ్యాపారం చేస్తుండటంతో పరిస్థితి మరింత విషమించిందని వారు ఆరోపిస్తున్నారు. వెంటనే ఈ బర్రెల మందను గ్రామ శివారుకు తరలించాలి. గ్రామంలో బ్లీచింగ్ పౌడర్ చల్లి, ఫాగింగ్ చేయించి పారిశుధ్య చర్యలు చేపట్టాలి. లేనిపక్షంలో మేము పెద్ద ఎత్తున ఆందోళన చేపడతాం" అని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు. పొనూర్ గ్రామం ఆరోగ్యపరంగా ప్రమాదంలో పడుతుండటంతో ఉన్నతాధికారులు వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకుని గ్రామాన్ని కాపాడాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

విలేకర్లు కావలెను
సీనియర్ జర్నలిస్ట్ మానసాని కృష్ణారెడ్డి సంపాదకత్వంలో వెలువడుతున్న అశేష పాఠకాదరణ ఉన్న
వాస్తవం జనోదయ
తెలుగు దినపత్రికలకు
విలేకర్లు కావలెను.
సీనియర్ జర్నలిస్ట్ మానసాని కృష్ణారెడ్డి సంపాదకత్వంలో
9618616110, 8074124190

# ప్రజల ప్రాణాల కంటే పరిశ్రమలు గొప్పవి కావు

**ఎమ్మెస్ అగర్వాల్ పరిశ్రమను తరలించాలని నిరసన**

**జనసేన పార్టీ గజ్వేల్ నియోజకవర్గం ఇన్చార్జి కమ్మరి శ్రీనివాస్**



**వాస్తవం : మనోహరాబాద్:**

ప్రజల ప్రాణాల కంటే పరిశ్రమలు గొప్పవి కావని,తక్షణమే పరిశ్రమను గ్రామాల మధ్య నుండి దూరంగా తరలించాలని జనసేన పార్టీ గజ్వేల్ నియోజకవర్గ ఇన్చార్జి కమ్మరి శ్రీనివాస్ అన్నారు.మనోహరాబాద్ మండలంలోని రంగాయిపల్లి,చెట్లగౌరారం గ్రామాల పరిధిలో ఉన్న ఎమ్మెస్ అగర్వాల్ పరిశ్ర మ వల్ల వచ్చే కాలుష్యంతో గ్రామస్తులు తీవ్ర ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని జనసేన పార్టీ గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ కమ్మరి శ్రీనివాస్ నియోజకవర్గంలోని జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి బుధవారం రంగాయిపల్లి,చెట్లగౌరారం అంబేద్కర్ చివరస్తా వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ప్రాణాలతో చెలగాట మాడే పరిశ్రమను తరలించేంతవరకు నిరసన కార్యక్రమాలు చేపడుతూ పోరాటం కొనసాగిస్తామని పేర్కొన్నారు. ప్రజల సమక్షంలో ప్రజాభిప్రాయ స్వీకరణ చేసి పరిశ్రమను గ్రామాలకు దూరంగా తరలించాలని అధికారులను కోరారు.లేని పక్షాన రానున్న రోజుల్లో వెయ్యి మంది జనసేన నాయకులు, కార్యకర్తలతో కలసి భారీ ఎత్తున రాస్తా రోకో నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బాల్ రెడ్డి, భాస్కర్,దావత్ సతీష్ కుమార్,సాయి ప్రసాద్,నరేష్,కిషోర్,కనకరాజు,ప్రశాంత్



గౌడ్,మధుసూదన్ రెడ్డి,నరేష్, రాజు, మల్లేశం,లింగం నాయక్,కరుణాకర్, శ్రీకాంత్,శ్రీనివాస్,ప్రశాంత్,భరత్ రెడ్డి, మనోహర్,తదితరులు పాల్గొన్నారు.

# మానేరు వాగులో కొట్టుకుపోయిన ఇద్దరు యువకులు

**గ్రామస్తుల సాహసంతో ప్రాణాపాయం నుంచి బయటకు**



**వాస్తవం : ఎల్లారెడ్డిపేట:**

ఎల్లారెడ్డిపేట మండలం పదిర రామలక్ష్మణపల్లె సమీపంలోని మానేరు వాగు భారీ వర్షాల కారణంగా ఉధృతంగా ప్రవహిస్తున్న సమయంలో బైక్‌పై వచ్చిన ఇద్దరు వ్యక్తులు వాగును దాటేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో బైక్‌తో నీటి ప్రవాహంలో కొట్టుకుపోయారు.ప్రవాహంలో కొట్టుకుపోయిన వారు ఓ బండరాయిని పట్టుకుని సహాయం కోసం కేకలు వేయడంతో సమీప గ్రామస్తులు గమనించి వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్నారు. తాడు సాయంతో ఎంతో సాహసంగా వారిని సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు. దీంతో పెను ప్రమాదం తప్పింది.సమయానికి గ్రామస్తులు స్పందించకపోయి ఉంటే ప్రాణనష్టం జరిగేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. వర్షాకాలంలో ఉధృతంగా ప్రవహించే వాగులు, కాలువలను దాటేందుకు ఎవరూ ప్రయత్నించవద్దని గ్రామస్తులు సూచించారు. అలాగే ప్రమాదకర ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన భద్రతా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

# ఎల్లారెడ్డిపేటలో ఇంటి పైకప్పు కూలి భారీ నష్టం



**వాస్తవం : ఎల్లారెడ్డిపేట:**

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో కురుస్తున్న భారీ వర్షాల ప్రభావంతో మరో ఇల్లు దెబ్బతింది. మండల కేంద్రానికి చెందిన రామనాచారి నివాస గృహం పైకప్పు పూర్తిగా కూలిపోవడంతో ఇంట్లో ఉన్న గృహోపకరణాలు, ఇతర సామాన్లు దెబ్బతిన్నాయి.సమాచారం అందుకున్న స్థానిక ప్రజాప్రతినిధులు, రెవెన్యూ అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని దెబ్బతిన్న ఇంటిని పరిశీలించి నష్టం వివరాలు తెలుసుకున్నారు. తన కుటుంబం నివసించేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందని, ప్రభుత్వం తక్షణ ఆర్థిక సాయం అందించడంతో పాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని బాధితుడు రామనాచారి కోరారు. బాధిత కుటుంబానికి వెంటనే సహాయం అందించి, శాశ్వత నివాసం కల్పించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

# చిదినేపల్లి, రేగులగూడెంలో రీ-సర్వేపై అవగాహన



**వాస్తవం : కాటారం**

కాటారం మండలంలోని చిదినేపల్లి, రేగులగూడెం రెవెన్యూ గ్రామాల్లో రీ–సర్వే అవగాహన గ్రామసభలు నిర్వహించారు. గ్రామసభల్లో రీ–సర్వే ప్రాముఖ్యత, భూ రికార్డుల నవీకరణ, భూ సరిహద్దుల నిర్ధారణ, అభ్యంతరాల నమోదు ప్రక్రియపై రైతులకు అధికారులు అవగాహన కల్పించారు. రీ–సర్వే ప్రక్రియలో రైతులు పూర్తిస్థాయిలో సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ నాగరాజు, డీవైఐఓఎస్, సర్వేయర్, ఆర్ఐ, జీపీఓ, చిదినేపల్లి సర్పంచ్ బాల్నే జగదీశ్వర్ రెడ్డి, రేగులగూడెం సర్పంచ్ పాగె ఆమని, ఉప సర్పంచులు, ప్రజాప్రతినిధులు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, రైతులు పాల్గొన్నారు.

# మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన డీసీసీ అధ్యక్షులు సంగీతం

**వాస్తవం : ఎల్లారెడ్డిపేట**

ఎల్లారెడ్డిపేట మండల లోని గుండారం గ్రామంలో నూతనంగా నిర్మించనున్న మహిళ సమాఖ్య భవన నిర్మాణానికి డిసిసి అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ భూమి పూజ చేశారు. బుధవారం రాచర్ల గుండారం గ్రామపంచాయతీ ఆవరణలో మార్కెట్ కమిటీ చైర్మన్ సబెర బేగంతో కలిసి కాంగ్రెస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలోని 30 మహిళా సంఘాలకు ఉపయోగపడే రూ. 10 లక్షల వ్యయంతో



నిర్మించ తలపెట్టిన మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి మహిళా సంఘాలతో పూజా కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని 30 మహిళా సంఘాలకు ఈ భవనం సేవలందించనుంది. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుడిద రాజేందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, జిల్లా కార్యదర్శి గిరిధర్ రెడ్డి, కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు మర్రి శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామ్ రెడ్డి, మాజీ మైనారిటీ సెల్ అధ్యక్షులు సాహెబ్, ఎస్కే గౌస్, గంభీరావుపేట మండల అధ్యక్షుడు తిరుపతి గౌడ్ పాల్గొన్నారు.

# ఇల్లు కూలిన కుటుంబాన్ని డే కేర్ సెంటర్‌కు తరలింపు

**వాస్తవం : ఎల్లారెడ్డిపేట:**



ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన సాన లలిత, ఆమె తల్లి రాజవ్వ నివాసం గత నాలుగుఐదు రోజులుగా కురుస్తున్న భా రీ వర్షాల కారణంగా కూలి పోవడంతో వారు నిరాశ్రయుల య్యారు. విషయం తెలు సు కున్న వివిధ రాజకీయ పార్టీల నాయకులు మంగళవారం కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుడిది రాజేందర్ చొరవతో బుధవారం బాధిత కుటుంబాన్ని సురక్షితంగా డే కేర్ సెంటర్‌కు తరలించి తాత్కాలిక ఆశ్రయం కల్పించారు.ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు దొమ్మాటి నరసయ్య, మాజీ మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి, పందిర్ల శ్రీనివాస్ గౌడ్, మెండే శ్రీనివాస్, బందారపు మల్లా రెడ్డి, ప్రసాద్ రెడ్డి, గుర్రపు రాములు, ప్రవీణ్ పాల్గొన్నారు.

# మంచిర్యాల టీఎన్జీవో భవన్‌లో
# జిల్లా కార్యవర్గ సమావేశం

**జైపూర్ ఎంపీడీవోగా అదనపు బాధ్యతలు స్వీకరించిన శ్రీపతి బాపురావుకు టీఎన్జీవో జిల్లా కమిటీ ఘన సన్మానం**

**జైపూర్ : వాస్తవం**



టీఎన్జీవో మంచిర్యాల జిల్లా కార్యవర్గ సాధారణ సమావేశం మంగళవారం మంచిర్యాలలోని టీఎన్జీవో భవన్ లో జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జైపూర్ ఎంపీడీవోగా ఇటీవల అదనపు బాధ్యతలు స్వీకరించిన శ్రీపతి బాపు రావును జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. సమావేశంలో మాట్లాడిన జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి, జిల్లాలోని నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ ఉద్యోగులందరూ సెప్టెంబర్ 30 లోపు సభ్యత్వం తీసుకుని రాష్ట్రంలోనే 100 శాతం సభ్యత్వ నమోదులో మంచిర్యాల జిల్లా ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం 100 రోజుల్లో ఆరువేల కోట్లు విడుదల చేసినందుకు గాను ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రివర్గం, టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఎస్ఎం హుస్సేని ముజీబ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. అదే సమయంలో ఉద్యోగుల పెండింగ్ సమస్యలపై ఏకగ్రీవ తీర్మానం చేశారు. 6 డీఏ లను వెంటనే విడుదల చేయాలని, పీఆర్సీని అమలు చేయాలని, సీపీఎస్ ను రద్దు చేసి ఓపీఎస్ అమలు చేయాలని, ఎంప్లాయిస్ హెల్త్ కార్డును అందరి కుటుంబ సభ్యులకు వర్తించేలా చర్యలు తీసుకోవాలని, మంచిర్యాల మున్సిపాలిటీ కార్పొరేషన్‌గా అప్ గ్రేడ్ అయినందున కార్పొరేషన్ పరిధిలో పనిచేసే ఉద్యోగులకు 17 శాతం హెచ్ ఆర్ఏ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ తీర్మానాన్ని రాష్ట్ర కమిటీ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చర్యలు ఉంటాయని ఆయన తెలిపారు. సమావేశంలో జిల్లా కమిటీలో ఏర్పడిన క్యాజువల్ వేకెన్సీ ఉపాధ్యక్ష పదవికి కో ఆప్షన్ పద్ధతిలో నడిమెట్ల సత్యనారాయణను ఎన్నుకున్నారు. ఆయనను కూడా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి బొడ్డు శ్రావణ్ కుమార్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు, కోశాధికారి సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, కేజియా రాణి, అంజయ్య, తిరుపతి, రామ్ కుమార్, నరేందర్, సంయుక్త కార్యదర్శులు సునీత, ప్రభు, పద్మలత, స్పోర్ట్స్ సెక్రటరీ కుమార్, మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్, కార్యదర్శి అజయ్, మందమర్రి యూనిట్ అధ్యక్షులు సుమన్, లక్సెట్టిపేట యూనిట్ అధ్యక్షులు శ్రీనివాస్, బెల్లంపల్లి యూనిట్ కార్యదర్శి క్రాంతి పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో పాడిఆవు మృతి



**వాస్తవం : అడ్డగూడూరు :**

విద్యుదాఘాతానికి గురై పాడి ఆవు మృతి చెందిన సంఘటన అడ్డగూడూర్ మండల కేంద్రంలో బుధవారం చోటు చేసుకుంది. మండల కేంద్రానికి చెందిన రైతు బోయపల్లి కంట్లం ఆవును రోజు వారీగా తన వ్యవసాయ క్షేత్రం వద్దకు తోలుకొని వెళ్లగా మేత మేసుకుంటూ వెళ్లి ప్రమాదవశాత్తు పక్కనే ఉన్న విద్యుత్ వైర్లకు తగలడంతో ఆవు అక్కడికక్కడే మృతి చెందిందని, మృతి చెందిన ఆవును చూసి బాధిత రైతు బోరున విలపించాడు. ఆవు విలువ సుమారు 80 వేల రూపాయలు ఉంటుందని, తనను ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతు ప్రభుత్వాన్ని కోరారు.


జర్నలిస్ట్ సంక్షేమ సంఘం
Red 914/2015
జర్నలిస్ట్ సంక్షేమమే పరమావధిగా
జర్నలిస్ట్ హక్కుల కోసం....
వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...
సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం॥ 9618616110


# జైపూర్ మండలంలో
# అదుపులేని మద్యం అక్రమ విక్రయాలు

**ఎక్సైజ్ అధికారుల అండదండలతోనే దందా**

**జైపూర్, ఇందారం వైన్ షాపుల యజమానుల సహకారంతో ఊరూరా 'సిట్టింగ్' దందా**

**యథేచ్ఛగా అనధికార సిట్టింగ్ షాపులు**

**( దుస్సా వివేక్ సాయి )**

**వాస్తవం : జైపూర్**

జైపూర్ మండల పరిధిలోని గ్రామీణ ప్రాంతాల్లో అక్రమ మద్యం విక్రయాలు, అనధికార బెల్టు షాపుల దందా హద్దు అదుపు లేకుండా పుట్టుకొస్తున్నాయి. ప్రధానంగా శివ్వారం, పౌనూర్, గోపాల్పూర్, వేలాల, కిష్టాపూర్, కుందారం, శెట్పల్లి తదితర గ్రామాలకు జైపూర్ మరియు ఇందారం బ్రాందీ షాప్ నుంచి ఆటోల్లో ఆర్డర్లపై మద్యం సరఫరా జరుగుతోంది. పగటిపూటే వ్యాపారాలు బహిరంగంగా మద్యం గ్రామీణ ప్రాంతాలకు తరలిస్తున్నా ఎక్సైజ్ శాఖ అధికారులు కనీసం కన్నెత్తి చూడకపోవడం వెనుక పెద్ద ఎత్తున మామూళ్లు ముడుతున్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**ఆటోల్లో బాక్సుల కొద్దీ రవాణా -- గ్రామాల్లో మద్యం ఏరులై పారుతున్న వైనం**

లైసెన్స్ పొందిన మద్యం షాపుల నుంచి కేవలం పరిమిత సంఖ్యలోనే విక్రయాలు జరగాల్సి ఉన్నప్పటికీ, జైపూర్ ప్రధాన మద్యం దుకాణ యజమానులు గ్రామీణ వ్యాపారులతో కుమ్మక్కై వ్యాపారాన్ని చట్టానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. ప్రతిరోజూ ఆటోలు, ద్విచక్ర వాహనాలపై పదుల సంఖ్యలో మద్యం బాక్సులను గ్రామాల్లోని కిరాణా కొట్టులు, పాన్ డబ్బాలు, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బెల్టు షాపులకు సరఫరా చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు జరుపుతూ, అసలు ధర కంటే మించి అదనపు వసూళ్లకు పాల్పడుతున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మద్యం విక్రయ కేంద్రాలు, పర్మిట్ రూమ్‌లు రాత్రి 10.00 గంటలకల్లా మూసివేయాలి. కానీ జైపూర్ మండల పరిధిలోని గ్రామాల్లో నిర్భయంగా నివాస ప్రాంతాల మధ్యనే ప్రత్యేక సిట్టింగ్ షాపులు ఏర్పాటు చేశారు. రాత్రి పగలు తేడా లేకుండా విచ్చలవిడిగా మద్యం అమ్ముతున్నారు. అర్ధ రాత్రి వేళల్లో మద్యం ప్రియులు గుమిగూడి అల్లర్లు సృష్టించడం, అసభ్యకర పదజాలంతో కేకలు వేయడంతో ఆయా వీధుల్లో నివసించే ప్రజలు, ముఖ్యంగా మహిళలు, వృద్ధులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. గ్రామీణ ప్రధాన రహదారుల పక్కనే బెల్ట్ షాప్‌లో సిట్టింగ్ ఉండడంవల్ల మద్యం తాగి ఊగుతున్న మూకల వల్ల మహిళలు, విద్యార్థినులు సాయంత్రం వేళల్లో బయటకు రావడానికి భయపడే పరిస్థితులు నెలకొన్నాయి. ఊరూరా అందుబాటులో ఉన్న అక్రమ బెల్టు షాపుల వల్ల బడి ఈడు పిల్లలు, కళాశాల విద్యార్థులు, నవ యువకులు సులభంగా మద్యానికి బానిసలవుతున్నారు. చదువుకోవాల్సిన వయస్సులో వ్యసనాల బారిన పడి తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. పనులకు వెళ్లే కూలీలు, రోజువారీ వేతనదారులు సంపాదించిన డబ్బునంతటినీ సాయంత్రానికి ఈ బెల్టు షాపుల్లోనే తగలేస్తుండటంతో నిరుపేద కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోతున్నాయి. మద్యపానానికి బానిసై ఇంట్లో నిత్యం గొడవలకు దిగడంతో పల్లెల్లో కుటుంబ బంధాలు ఛిద్రమవుతున్నాయి. అపరిమితంగా అందుబాటులో ఉన్న అక్రమ మద్యం కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో మద్యం తాగి వాహనాలు నడిపే వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. పరిమితికి మించి తాగి వాహనాలు నడపడం వల్ల ఇటీవల మండల పరిధిలో చిన్న పెద్ద రోడ్డు ప్రమాదాలు తరచూ జరుగుతున్నాయి. నాణ్యత లేని మద్యం, నకిలీ మద్యం విక్రయాలు కూడా జరిగే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో విచ్చలవిడిగా జరుగుతున్న ఈ అక్రమ దందాపై ఎక్సైజ్



అధికారులకు పూర్తి సమాచారం, ఆధారాలు ఉన్నప్పటికీ దాడులు చేయడం లేదు. మద్యం మాఫియా ఇచ్చే మామూళ్లకు కక్కుర్తిపడి ఎక్సైజ్ శాఖే ఈ అక్రమాలకు పూర్తి అండగా నిలుస్తోంది. భవిష్యత్తులో అక్రమ మద్యం వల్ల ఏమైనా అనిష్ట సంఘటనలు, గొడవలు లేదా ప్రాణనష్టం జరిగితే దానికి ఎక్సైజ్ సీఐతో పాటు సంబంధిత అధికారులే పూర్తి బాధ్యత వహించాలి." ప్రజాసంఘాలు, మహిళా సమాఖ్యల తక్షణ డిమాండ్లు ఎక్సైజ్ ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ ఇప్పటికైనా తక్షణమే స్పందించి జైపూర్ మండలంలో అక్రమ మద్యం రవాణా చేస్తున్న ఆటోలు, ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకోవాలి. అనధికారికంగా బెల్టు షాపులు, సిట్టింగ్ రూమ్‌లు నడుపుతున్న నిర్వాహకులపై, వారికి సహకరిస్తున్న ప్రధాన మద్యం షాపు యాజమాన్యంపై చట్ట పరమైన జామీను లేని కేసులు నమోదు చేయాలి. గ్రామీణ ప్రాంతాల్లో బెల్టు షాపులు మళ్లీ వెలయకుండా ఎక్సైజ్, పోలీస్, గ్రామ పంచాయతీ అధికారులతో ప్రత్యేక నిఘా బృందాలను ఏర్పాటు చేయాలి. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, అక్రమ దందాకు సహకరిస్తున్న క్షేత్రస్థాయి ఎక్సైజ్ సిబ్బందిపై సమగ్ర విచారణ జరిపి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి. ఉన్నతాధికారులు వెంటనే స్పందించకపోతే మండల వ్యాప్తంగా మహిళా సంఘాలు, ప్రజాసంఘాలు, గ్రామస్తులందరినీ ఏకం చేసి ఎక్సైజ్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరిస్తున్నారు.

# నడిగడ్డ తాండ సమస్యల పరిష్కారానికి ఉప కమిషనర్‌కి వినతి

**వాస్తవం : శేరిలింగంపల్లి**

నడిగడ్డ తాండ గిరిజన సంక్షేమ సంఘం కమిటీ ఆధ్వర్యంలో మాదాపూర్ సర్కిల్ – 50, ఉప కమిషనర్ బాల క్రిష్ణని కలిసి నడిగడ్డ తాండలో నెలకొన్న సమస్యల పరిష్కారం గురించి వినతి పత్రం అందజేయడం జరిగింది.

ప్రస్తుతం మా తాండలో క్రింది సమస్యలు తీవ్రంగా ఉన్నాయి:

1.వీధి దీపాలు:ఉన్న విద్యుత్ దీపాలు సరిగా వెలగడం లేదు. అందువల్ల రాత్రి సమయంలో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.కావున నూతన విద్యుత్ దీపాలు మరియు నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయవలసి ఉన్నది.

2. పారిశుధ్యం: తాండలోని ప్రధాన రోడ్లు మరియు పరిసర ప్రాంతాలు అంతా అశుభ్రంగా ఉన్నాయి.ప్రతిరోజు శుభ్రపరిచే శానిటేషన్ సిబ్బందికి ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా వారు పట్టించుకోవడం లేదు.

3. డ్రైనేజీ: అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వల్ల వర్షపు నీరు రోడ్లపై నిలుస్తుంది. దీనివల్ల మహిళలు, వృద్ధులు చాలా ఇబ్బంది పడుతున్నారు.




4. సి.సి. రోడ్లు: తాండలోని ప్రధాన వీధుల్లో నూతన సి.సి. రోడ్లు ఏర్పాటు చేయవలసి ఉన్నది.

మా వినతిని పరిగణలోకి తీసుకున్న ఉప కమిషనర్ సమస్యలను పరిష్కరించుటకు కృషి చేస్తానని సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో సభవత్ హన్మ నాయక్–అధ్యక్షులు ఇస్లావత్ దశరథ్ నాయక్–ప్రధాన కార్యదర్శి గోవిందు సుధాకర్, దేవనూర్ నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల విద్యార్థులకు అవగాహన



**వాస్తవం : కోనరావుపేట**

కోనరావుపేట మండలంలోని మోడల్ పాఠశాలల్లో ఎస్ ఐ కె ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై విద్యార్థులకు బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఎస్ ఐ కె ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ..విద్యార్థిని విద్యార్థులకు సైబర్ మోసాల పట్ల వాటినుండి తప్పించుకోవడానికి తీసుకోవలసిన తగు జాగ్రత్తల గురించి వివరించారు.ఎవరైనా సైబర్ నేరాల వల్ల బాధితులు అయితే వెంటనే 1930 కు డయల్ చేయాలని, లేదా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## సీఐ ఓ.వెంకటేష్

**వాస్తవం : ఎల్లారెడ్డిపేట**

సైబర్ జాగ్రూకత దివస్ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు "సురక్షా కా తిరంగా. సైబర్ స్వతంత్ర తెలంగాణ వైపు. అనే థీమ్‌తో ఎల్లారెడ్డిపేట మండల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డిపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఓ. వెంకటేష్ మాట్లాడుతూ, సైబర్ నేరాల నివారణ, ఆన్‌లైన్ ఆర్థిక మోసాలు, డిజిటల్ అరెస్ట్ పేరుతో జరుగుతున్న మోసాలు, ఫ్యూ,ఆర్ కోడ్ మోసాలు, సురక్షిత డిజిటల్ వినియోగం, సైబర్ హెల్ప్‌లైన్ 1930, జాతీయ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద ఫోన్ కాల్స్,



లింకులు, ఆర్ కోడ్‌లు, ఫ్యూలను ఎవరికీ తెలియజేయవద్దని సూచించారు. ఒకవేళ సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు కాల్ చేయడంతో పాటు జాతీయ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని తెలిపారు. ప్రజల్లో సైబర్ భద్రతపై అవగాహన పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని సీఐ ఓ. వెంకటేష్ పేర్కొన్నారు.

# ఆషాఢ బోనాల మహోత్సవంలో ఆది శ్రీనివాస్



**వాస్తవం : వేములవాడ**

ఆషాఢ మాసం బోనాల ఉత్సవాల సందర్భంగా వేములవాడ పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం ఎంప్లాయిస్ యూనియన్, వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన బోనాల మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ... అమ్మవారి కటాక్షంతో రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, రైతులకు మంచి వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని ప్రార్థించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించే ఈ ఉత్సవాలు సమాజంలో ఐక్యతను,ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు,కౌన్సిలర్‌లు,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు,డైరెక్టర్‌లు,ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ కళాశాలలో సైబర్ నేరాలపై అవగాహన

**సురక్షా తిరంగా సైబర్ స్వతంత్ర తెలంగాణ పోస్టర్ ఆవిష్కరణ**

**వాస్తవం : హుస్నాబాద్**

విద్యార్థులు డిజిటల్ ప్రపంచంలో సురక్షితంగా ఉండడానికి సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని ఏసిపి సదానందం అన్నారు. హుస్నాబాద్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో బుధవారం నిర్వహించిన సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమంలో ఏసీపీ సదానందం , సీఐ శ్రీధర్, హుస్నాబాద్ ఎస్ఐ లక్ష్మారెడ్డి తో పాటు సైబర్ క్రైమ్ ఎస్ఐ దివ్య విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ...ఆన్‌లైన్ లోన్ యాప్‌లు, ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లు,డిజిటల్ అరెస్ట్ పేరుతో జరిగే మోసాలు,ఫిషింగ్ లింకులు, నకిలీ వెబ్‌సైట్లు,ఓటీపీ మోసాలపై వీడియో క్లిప్‌ల ద్వారా వివరించారు. తెలియని లింకులను క్లిక్ చేయవద్దని, వ్యక్తిగత, బ్యాంకు వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దని సూచించారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని,జాతీయ సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని తెలిపారు. సోషల్ మీడియాలో వ్యక్తిగత సమాచారాన్ని గోప్యంగా ఉంచడం ద్వారా ఆన్ లైన్ మోసాలను సులభంగా నివారించవచ్చని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులతో సైబర్ భద్రత ప్రతిజ్ఞ చేయించి సురక్ష కా తిరంగా... సైబర్ స్వతంత్ర తెలంగాణ పోస్టర్‌ను ఆవిష్కరించి,సురక్షితమైన ఆన్‌లైన్ వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఏసీపీ సదానందం, సీఐ శ్రీధర్, ఎస్ఐ లక్ష్మారెడ్డి, సైబర్ క్రైమ్ ఎస్ఐ దివ్య,కళాశాల ప్రిన్సిపాల్,అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



జర్నలిస్ట్ సంక్షేమ సంఘం
Red 914/2015
జర్నలిస్ట్ సంక్షేమమే పరమావధిగా
జర్నలిస్ట్ హక్కుల కోసం....
వాళ్ళ ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...
సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం॥ 9618616110

# ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలందించాలి

**కలెక్టర్ రాహుల్ శర్మ**

**జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి నూతన సూపరింటెండెంట్‌గా డాక్టర్ వెంకటరత్నం బాధ్యతల స్వీకారం**

**వాస్తవం : భూపాలపల్లి**

ప్రజల ఆరోగ్య భద్రతే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వ వైద్య సిబ్బంది సమన్వయంతో, అంకితభావంతో విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందేలా సేవలందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులుగా (సూపరింటెండెంట్‌గా) నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ వెంకటరత్నం బుధవారం ఐడీఓసీ కార్యాలయంలో జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులు ప్రజలకు నమ్మకమైన వైద్య సేవలు అందించే కేంద్రాలుగా నిలవాలని అన్నారు. ఆసుపత్రిలో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, వార్డులు, ఓపీ, అత్యవసర విభాగాలు, పరిసర ప్రాంతాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. రోగులు, వారి సహాయకులకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించడం ఆసుపత్రి యాజమాన్యం బాధ్యత అని పేర్కొన్నారు. వైద్యులు, నర్సులు, ఇతర సిబ్బంది కచ్చితమైన సమయపాలన పాటిస్తూ తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని కలెక్టర్ ఆదేశించారు. సిబ్బంది హాజరు, సేవల నిర్వహణపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి సకాలంలో పరీక్షలు, చికిత్స, అవసరమైన మందులు అందేలా చర్యలు తీసుకోవాలని,అత్యవసర సేవలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిపై ప్రజల్లో మరింత విశ్వాసం పెరిగేలా నాణ్యమైన, సత్వర వైద్య సేవలు



అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు. రోగులతో సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా సేవలందించాలని సూచించారు. ప్రభుత్వ వైద్య సేవలను మరింత మెరుగుపరిచేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని నూతన సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటరత్నంకు దిశానిర్దేశం చేశారు.

# వృద్ధాశ్రమ స్థలంలో సబ్‌స్టేషన్ నిర్మాణం వద్దు

**ట్రస్టు సభ్యులు**

**వాస్తవం : చందుర్తి**

చందుర్తి మండలం లింగంపేట గ్రామంలోని చార్వాక వృద్ధాశ్రమానికి కేటాయించిన స్థలంలో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణాన్ని చేపట్టవద్దని ట్రస్ట్ సభ్యులు, వృద్ధులు మరోసారి ఆందోళనకు దిగారు. ఆశ్రమ ప్రాంగణంలో దీక్ష చేపట్టి, అధికారులు ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ట్రస్ట్ సభ్యుల కథనం ప్రకారం... 2017లో నాటి ప్రభుత్వం వృద్ధాశ్రమం కోసం ఐదెకరాల ప్రభుత్వ భూమిని కేటాయించింది. అయితే గత మే నెలలో అదే స్థలంలో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణం కోసం అధికారులు హద్దులు పాతే ప్రయత్నం చేయగా,ట్రస్ట్ సభ్యులు నిరసన వ్యక్తం చేయడంతో నాలుగు రోజుల పాటు కొనసాగిన దీక్ష అనంతరం అధికారులు అక్కడ ఎలాంటి నిర్మాణాలు చేపట్టబోమని, ఐదెకరాల స్థలాన్ని ఆన్‌లైన్‌లో నమోదు చేసి హద్దులు ఖరారు చేస్తామని హామీ ఇవ్వడంతో దీక్షను విరమించారు. అయితే ఇచ్చిన హామీని విస్మరిస్తూ రెండు రోజుల క్రితం అధికారులు మళ్లీ జేసీబీలతో వచ్చి ట్రస్ట్ భవనం ఎదుట గోతులు తవ్వి బోరు వేయడానికి



ప్రయత్నించారని ట్రస్ట్ సభ్యులు ఆరోపించారు. దీనిని అడ్డుకుని మళ్లీ నిరసన దీక్ష ప్రారంభించినట్లు తెలిపారు. గ్రామంలోనే సుమారు 20 ఎకరాల ప్రభుత్వ భూమి అందుబాటులో ఉండగా, సబ్‌స్టేషన్‌ను అక్కడ నిర్మించాలని గ్రామ సర్పంచ్ తీర్మానం చేసినప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని వారు పేర్కొన్నారు. ఉద్దేశపూర్వకంగానే వృద్ధాశ్రమ స్థలాన్ని ఎంపిక చేయడం వెనుక రాజకీయ ఒత్తిళ్లు ఉన్నాయని ఆరోపించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, స్థానిక ఎమ్మార్వో వృద్ధులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుని వృద్ధాశ్రమ స్థలంలో సబ్‌స్టేషన్ నిర్మాణాన్ని నిలిపివేయాలని ట్రస్ట్ సభ్యులు విజ్ఞప్తి చేశారు. అన్యాయంగా పనులు కొనసాగిస్తే తమ ఆందోళనను గ్రామగ్రామాన విస్తరించి ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## గిరిజన మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ

**నస్తూరుపల్లిలో ఐటీడీఏ ఆధ్వర్యంలో కేంద్రం ప్రారంభం**



**వాస్తవం : కాటారం**

గిరిజన మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఐటీడీఏ ఏటూరునాగారం ఆధ్వర్యంలోని వైటీసీ ట్రెనింగ్ సెంటర్ ద్వారా కాటారం మండలం నస్తూరుపల్లి గ్రామంలో కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ రాధా, రాధాకృష్ణ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించి, మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా స్వావలంబన సాధించాలని సూచించారు.శిక్షణ ద్వారా కుట్టు నైపుణ్యాలు పెంపొందించుకుని ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో వైటీసీ ట్రెనింగ్ సెంటర్ మేనేజర్ రాజశేఖర్, అడ్మిన్ అర్జున్, ట్రైనర్ వనజ, మొబిలైజర్ శేఖర్ , శిక్షణ పొందనున్న గిరిజన మహిళలు పాల్గొన్నారు.

# రహదారి భద్రతపై అవగాహన

**వాస్తవం : సిరిసిల్ల**

జిల్లాకలెక్టర్,ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ ఆదేశాల మేరకురాజన్న సిరిసిల్ల జిల్లా రవాణా అధికారి శ్రీనివాస్ అధ్యక్షతనసిరిసిల్ల విద్యానగర్ లో గల జిల్లా పర్యత్ ఉన్నత పాఠశాలలో బుధవారం రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.సిరిసిల్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ని విద్యార్థిని, విద్యార్థులకు రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రవాణా శాఖ అధికారి దేవునూరి శ్రీనివాస్ మాట్లాడుతూ... రహదారులపై ప్రయాణించే ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.వాహనం నడిపే సమయంలో హెల్మెట్, సీటుబెల్ట్ వినియోగం తప్పనిసరి అని, మైనర్లు వాహనాలు నడపడం చట్టవిరుద్ధమని తెలిపారు. రహదారిని దాటేటప్పుడు జీబ్రా క్రాసింగ్‌ను ఉపయోగించాలని, ట్రాఫిక్ సిగ్నల్లను గౌరవించాలని విద్యార్థులకు వివరించారు.అలాగే, ద్విచక్ర వాహ



నాలపై ముగ్గురు ప్రయాణించకూడదని, అతివేగం, సెల్‌ఫోన్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపడం వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశం ఎక్కువగా ఉంటుందని హెచ్చరించారు. విద్యార్థులు తమ కుటుంబ సభ్యులకు కూడా రహదారి భద్రతపై అవగాహన కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, రవాణా శాఖ సహాయక మోటారు వాహనముల తనిఖీ అధికారి పృద్విరాజ్ వర్మ,ట్రాఫిక్ సబ్ ఇన్ స్పెక్టర్ శ్రీనివాస్ పాల్గొని విద్యార్థులకు రహదారి భద్రతకు సంబంధించిన సూచనలు, జాగ్రత్తలను వివరించారు.




# మహిళల సాధికారతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**మర్రిగడ్డ గ్రామంలో పలు అభివృద్ధి పనులు ప్రారంభం**

**వాస్తవం : చందుర్తి**

మహిళల ఆర్థికాభివృద్ధి, సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మె ల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండలంలోని మర్రిగడ్డ గ్రామంలో మహిళా సమైక్య భవనాన్ని, మూడు లక్షల తో ఏర్పాటుచేసిన మంచినీటి శుద్ధ జల కేంద్రాన్ని ప్రారంభించి అనంతరం అంగన్ వాడీ భవన నిర్మాణానికి బుధవారం ఆది శ్రీనివాస్ భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సంఘాలకు శాశ్వత భవనాల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. గతంలో మహిళా సంఘాల సమావేశాలకు సరైన వసతులు లేక ఇబ్బందులు ఎదుర్కొనేవారని, ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా మహిళా సంఘాలకు ప్రత్యేక భవనాలు నిర్మించి వారి కార్యకలాపాలకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తు న్నామని తెలిపారు.మహిళా సంఘాల సభ్యులు ఆర్థికంగా బలోపేతం కావాలనే లక్ష్యంతో వడ్డీ రాయితీలు, రూ.20 లక్షల వరకు రుణాలు, బ్యాంకుల ద్వారా భారీ స్థాయిలో రుణ సదుపాయాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.57 వేల కోట్ల రుణాలను మహిళా సంఘాలకు అందజేస్తున్నామని వెల్లడించారు. మహిళా సమాఖ్యలు ముందుకు వస్తే రైస్ మిల్లులు, సోలార్ పవర్ ప్రాజెక్టులు, బస్సుల నిర్వహణ వంటి ఆదాయ వనరులు కూడా కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆత్మగౌరవాన్ని పెంపొందించే చర్యల్లో భాగంగా నాణ్యమైన బతుకమ్మ చీరలను అందిస్తోందని తెలిపారు. రాజన్న సిరిసిల్ల నేతన్నలు నేసిన చీరలను మహిళలకు పంపిణీ చేస్తున్నామని, రెండో విడత చీరల తయారీ కూడా కొనసాగుతోందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలతో మహిళలు, రైతులు, పేదలకు ప్రత్యక్ష ప్రయోజనం కలుగుతోందని ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ, పేదలకు సన్నబియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం వంటి పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని చెప్పారు.మర్రిగడ్డ గ్రామంలో స్కూల్ భవనాలు, అంగన్ వాడీ కేంద్రం, గ్రామ రహదారులు, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. పల్లె దవాఖాన, బోరు బావి, మహిళా సంఘానికి మరో భవనం నిర్మాణం వంటి అంశాలను కూడా అధికారులు పరిశీలించి త్వరితగతిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో కరువు రావాలని గత పది సంవత్సరాలు పరిపాలన చేసిన వారు కోరుకుంటున్నారని విమర్శించారు. మొన్నటి రోజున వేములవాడ భీమేశ్వర స్వామివారి సన్నిధిలో మన ప్రాంతంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని ముగ్గురు మంత్రుల తో కలిసి వరుణ యాగం నిర్వహించడం జరిగిందని ఆ దేవుడు కరుణించి గత నాలుగు రోజులుగా వర్షాలు కురిసేలా చేశారనిపేర్కొన్నారు.వేములవాడ నియోజకవర్గ అభివృద్ధికి రాజన్న ఆలయ అభివృద్ధి, రహదారుల విస్తరణ, వంతెనల నిర్మాణం తదితర పనులకు భారీ





నిధులు తీసుకొచ్చామని, రాబోయే రోజుల్లో కూడా గ్రామాల అభివృద్ధికి అవసరమైన నిధులు తీసుకువచ్చి ప్రజల ఆశయాలను నెరవేర్చేందుకు కృషి చేస్తానని విప్ పేర్కొన్నారు.అంగన్ వాడీ చిన్నారులతో ఆది శ్రీనివాస్ సరదాగా గడిపారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ దూది మనిషా–శ్రీనివాస్, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు,అధికారులు, కాంగ్రెస్ పార్టీ చందుర్తి మండల శాఖ అధ్యక్షులు గొట్టె ప్రభాకర్, మాజీ జెడ్పిటి సభ్యులు నాగం కుమార్,ఆత్మ డివిజన్ అధ్యక్షులు ముస్కు ముకుంద రెడ్డి,ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు చింతపంటి రామస్వామి ,ఇందూరి మధు, జనార్ధన్, శ్రీనివాస్,రఘుపతి,జలపతి,తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిపిఐ ప్రచార యాత్రలను జయప్రదం చేయండి

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్**

**వాస్తవం ఆర్ సీ : కుత్బుల్లాపూర్**

కేంద్రంలో బిజెపి అవలంబిస్తున్నటువంటి ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సెప్టెంబర్ 1న దేశ రాజధాని ఢిల్లీలో లక్షలాదిమందితో నిర్వహించే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ ఈనెల 6 నుండి 14 వరకు జరిగే ప్రచార యాత్రలను జయప్రదం చేయాలని కోరుతూ నేడు షాపూర్ నగర్ హమాలి అడ్డ వద్ద ప్రచార యాత్ర గోడ పత్రికను విడుదల చేయడం జరిగింది.కార్యక్రమానికి సిపిఐ మండల కార్యదర్శి కె స్వామి అధ్యక్షత వహించగా జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ మాట్లాడుతూ ప్రజలకు అనేక వాగ్దానాలు ఇచ్చి గద్దె నెక్కిన కేంద్ర ప్రభుత్వం నిత్యవసర ధరలు తగ్గించడంలో విఫలమైందని, కేంద్ర ప్రభుత్వం విధానాల వల్ల అన్ని నిత్యవసర వస్తువులు ధరలు పెరిగాయని, విద్య వ్యవస్థను మొత్తం భ్రష్టు పట్టించిందని, యువజన కార్మిక రైతు వ్యతిరేక విధానాలను అనుసరిస్తుందని వీటన్నిటి ఫలితమే నేడు ప్రజలు పోరాటాలకు సిద్ధమై ఉన్నారని ఆ పోరాటాలకు నాయకత్వం వహించడానికి కమ్యూనిస్టు పార్టీ సిద్ధమైందని అన్నారు. స్వాతంత్రం వచ్చినప్పటినుండి బిజెపి ప్రభుత్వం ఏర్పడే వరకు 46 లక్షల కోట్లు అప్పుయితే బిజెపి వచ్చి 12 ఏళ్ల కాలంలోనే లక్ష కోట్ల అప్పు చేసిందని విమర్శించారు. అప్పు చేయడమే కాకుండా



ధరలను పెంచి టాక్స్ ల పేరుతో ప్రజల నుంచి లక్షల కోట్లను వసూలు చేసిందని, ఇన్ని లక్షల కోట్లతో ఎలాంటి ప్రభుత్వ రంగ సంస్థలను నిర్మించకపోగా అన్ని ప్రభుత్వ రంగ సంస్థలను తన మిత్రుడైన అదానికి మోడీ అమ్మివేశాడని దీనివల్లే నేడు అన్ని రంగాలలో ప్రభుత్వం విఫలమై ప్రజల తిరుగుబాటుకు కారణం అవుతుందని అన్నారు. ఇలా మోడీ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రచారం చేస్తూ సెప్టెంబర్ ఒకటి నాడు చలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆ కార్యక్రమాలు జయప్రదం చేయడానికి సిపిఐ ఆధ్వర్యంలో ప్రచార యాత్ర నిర్వహిస్తున్నామని కావున ప్రజలందరూ ప్రచార యాత్రలో పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు.కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి హరినాథ్ రావు, ఏఐటి యు సి జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, సిపిఐ నాయకులు సుంకిరెడ్డి మల్లేష్ మహేందర్ మజ్జి గౌరీ పవన్ చంద్రయ్య రమేష్ బాలు పాల్గొన్నారు.

**తంగడపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్**

## ప్రాథమిక పాఠశాలలో ఏకరూప దుస్తుల పంపిణీ



**వాస్తవం : చేవెళ్ల**

ప్రాథమిక పాఠశాల తంగడపల్లి చేవెళ్ల మండలంలో ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచి పామేన రాములు పాల్గొన్నారు. సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించడంలో ముందుండాలని బడుగు బలహీన వర్గాల పిల్లలు అన్ని రంగాలలో రాణించాలని ప్రభుత్వ బడుల్లోనే విద్యార్థులకు మంచి బోధన దొరుకుతుందని గ్రామంలోని ప్రజలందరూ ఆలోచించి ప్రభుత్వ బడిని బలో పేతం చేయాలని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థి కేంద్రీకృత బోధన జరుగుతుందని తెలిపారు ఈ సంవత్సరం నుండి మ న గ్రామంలో ప్రీ ప్రైమరీ స్కూల్ మొదలైంది కావున నాలుగు సంవత్సరాల పైబడిన పిల్లలందరినీ ప్రీ ప్రైమరీ స్కూల్లో అడ్మి షన్ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గోపాల్ వెంకటేష్, జర్నలిస్ట్ గొంగుపల్లి శ్రీపాల్, గ్రామ పెద్దలు గ్రామ చిన్నులు పాల్గొన్నారు.

**దాదాపు 6 నెలల నుండి**

# హైదర్‌నగర్ బస్తీ దవాఖానాలో డాక్టరు ఎక్కడ?

**బస్తీ దవాఖాన ...సిబ్బందితో కొనసా**

**గిస్తున్న వైనం లబోదిబోమ్మంటున్న రోగులు**

**వాస్తవం : శేర్లింగంపల్లి**

శేర్లింగంపల్లి నియోజకవర్గ పరిధి లోని ఐదున్నర డివిజన్లో ఉన్న కమ్యూనిటీ హాల్లో కొనసాగు తున్న బస్తీ దవాఖానాలో గత ఆరు నెలల నుండి రోగులకు డాక్టర్ లేక పోవడం తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటున్నట్లు నిత్యం వచ్చే రోగులు బుధవారం నాడు మీడియా మిత్రులతో వారి మనసులోని మాటలను తెలియజేశారు.ఈ విషయమై అక్కడ ఉన్న సిబ్బంది ని డాక్టర్ రాకపోవడానికి కారణా లు ఏంటి గతంలో దివ్య అనే డాక్టర్ ఇక్కడ విధులు నిర్వహించా రని తర్వాత ప్రమోషన్ కోసం కొన్ని ఉన్నత పరీక్షలను రాసేందు కు ఆమె వెళ్లింది. మళ్లీ రాకపోవడం తో ఇక్కడ పనిచేస్తున్న సిబ్బంది సైతం బాలనగర్ లో నిర్వహిస్తున్న మరో డాక్టర్ పై అధికారులకు తా ము లిఖితపూర్వకంగా ఇక్కడ డాక్టర్ని ఏర్పాటు చేయాలని పంపించినట్లు సిబ్బంది పేర్కొన్నా రు.హైదర్నగర్ గ్రామం అంటేనే ఆనాటి నుండి నేటి వరకు పెద్ద మార్పు లేదు చదువుకున్న వాళ్ళ సంఖ్య చాలా తక్కువ నిరక్షరాశు లు ఎక్కువగా అనిపిస్తుంటారు. ఇలాంటి వారి కోసం నియోజకవ ర్గంలోని బస్తు దవాఖా నాలలో డాక్టర్లు ఉన్నప్పటికీ ఇక్కడ మాత్రం గత మార్చ్ నుండి ఆగస్టు 2026 ఆగస్టు 5వ తేదీ వరకు



కూడా ఎటువంటి డాక్టర్ని నియమించక పోవడం బాధాకరమని చెప్పాలి.ప్ర తిని త్యం పలు రోగాల బారిన పడుతున్న స్థానిక జనాలు నిత్యం బస్తు డాక్టర్ లేదు అనడంతో ఏం చేయాలో తోచని పరిస్థితిలో నర్సుల ద్వారా కొన్ని మందులను తీసు కుంటూ వెళ్ళిపోతూ ఇబ్బం దుల పాలో అవుతున్నట్లు వారు మీడి యా సోదరులకు తెలియజేశారు.ఈవిషయం లో బాలానగర్ లో పనిచేస్తున్న డాక్టర్ ఇన్చార్జి మేము సైతం పై అధికారులకు త్వరలోనే డాక్టర్ నగర్ పంపాలని సిఫారసు చేసినట్లు ఆమె తెలియజేశారు.ఇ ప్పటికైనా వందలాది మంది నిత్యం హాస్పిటల్కు వచ్చే రోగులను దృష్టిలో ఉంచుకొని సంబంధిత అధికా రులు స్థానిక ఎమ్మెల్యే మాజీ కా ర్పొరేటర్ ఈ విషయంలో తక్షణమే నిర్ణయం తీసుకొని హైదర్ నగర్ బక్రీద్వానకు డాక్టర్ అపాయింట్మెంట్ ను వెంటనే చేయ వలసిందిగా ఈ ప్రాంతంలోని నివాసితులతోపాటు పరిసర ప్రాంతాల్లోని పలువురు రోగులు కోరుతున్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ

**చిదినేపల్లిలో లబ్ధిదారులకు అందజేత**

**అర్హులెవరూ నిరాశ చెందొద్దన్న సర్పంచ్**



**వాస్తవం : కాటారం**

మండలంలోని చిదినేపల్లి గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఎంపికైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను సర్పంచ్ జగదీశ్వర్ బుధవారం అందజేశారు. ఇందిరమ్మ కమిటీ సభ్యుల సమక్షంలో దుర్గం శ్రీకృష్ణ, అంబాల పోశు, మంతెన రాజశ్రీ, రంగు ఊర్మిళ, ఆకుల సత్యక్క, నగునూరి రాజేశ్వరి, బౌతు పార్వతి, దాగం స్రవంతి, మొల్లు మాధవికి మంజూరు పత్రాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ జగదీశ్వర్ మాట్లాడుతూ ఇల్లు లేని ప్రతి పేద కుటుంబానికి దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చొరవతో అర్హులందరికీ ఇళ్లు అందించే చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. ఇల్లు రాని అర్హులు ఎవరూ నిరాశ చెందాల్సిన అవసరం లేదని, దశలవారీగా అందరికీ న్యాయం జరుగుతుందని భరోసా ఇచ్చారు.కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి దేవేందర్, ఉపసర్పంచ్ రాజయ్య, వార్డు సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు లింగయ్య, బి. రమేష్, గణేష్ , గ్రామస్తులు పాల్గొన్నారు.

# తల్లిపాలు బిడ్డకు అమృతం

**తిమ్మాపూర్, రామన్నపేట గ్రామాల్లో తల్లిపాల వారోత్సవాలు**

**వాస్తవం: చందుర్తి**

చందుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామంలోని అంగన్ వాడీ కేంద్రంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ ఉపాధ్యాయురాలు గంగాజల, గ్రామ సర్పంచ్ కాపిల్ల శంకర్, ఉప సర్పంచి యెద్ల హరీష్, వార్డు సభ్యులు, కార్యదర్శి సందీప్,ఆశా కార్యకర్త మాధవి, పెద్దలు, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యత, పుట్టిన గంటలోపే తల్లిపాలు ఇవ్వడం, మొదటి ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే అందించడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. తల్లిపాలు శిశువుకు సంపూర్ణ పోషకాహారమని, రోగనిరోధక శక్తిని పెంపొందించి ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు దోహదపడతాయని వివరించారు.కార్యక్రమంలో పాల్గొ



న్న తల్లులు తల్లిపాలపై అవగాహన ప్రతిజ్ఞ చేసి, చిన్నారుల ఆరోగ్యం కోసం తల్లిపాలను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు.పిల్లల ఆరోగ్యానికి తల్లి పాలు శ్రేష్టమైనవి -- తల్లిపాలే బిడ్డకు తొలి టీకా, తల్లిపాలు బిడ్డకు అమృతం లాంటివని తెలిపారు. అలాగే మండలంలోని రామన్నపేట అంగన్ వాడీ కేంద్రంలో తల్లి పాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ ఉపాధ్యాయురాలు మంజుల,గ్రామ సర్పంచ్ భారతి,ఉప సర్పంచ్,వార్డు సభ్యులు, కార్యదర్శి,ఆశా వర్కర్,చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

**ఉచితంగా చీరలను పంపిణీ చేసిన**

## మాజీ కార్పొరేటర్ బాబా పసియుద్దీన్

**వాస్తవం : జూబ్లీహిల్స్**



మహిళలకు ఉచితంగా చీరలను పంపిణీ చేసే ఒక సామాజిక సంక్షేమ కార్యక్రమం. ఆ క్రమంలో భాగంగా ఆషాడ మాస బోనాల పండుగ సందర్భంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం బోరబండ ( డివిజన్)లో మాజీ డిప్యూటీ మేయర్( జిహెచ్ఎంసి), మాజీ కార్పొరేటర్ ఎండీ.బాబా ఫసియుద్దీన్ ఆధ్వర్యంలో బుధవారం తన సొంత నిధులతో ఆడపడుచులకు చీరల పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఆనంద్ కుమార్,ధర్మారెడ్డి,కవిత,లక్ష్మి నాయక్, వైజయంతి,కృష్ణవేణి,వెంకట లక్ష్మి,అలివేలు,శైలజ,మాలతీ,మీనా, పాల్గొన్నారు.

# తల్లిపాలు బిడ్డకు అమూల్యమైన వరం

## ఘనంగా ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు

## సర్పంచ్ నక్క ప్రశాంత్

**వాస్తవం : గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం ముచ్చర్ల గ్రామపంచాయతీలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ నక్క ప్రశాంత్ ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమంలో మాట్లాడుతూ గర్భవతులు బాలింతలు పౌష్టిక ఆహారాన్ని తీసుకుంటే ఆరోగ్యవంతమైన పిల్లలకు జన్మనిస్తారని వారన్నారు అధికారులు చెప్పిన సూచనలు పాటించి బిడ్డ పుట్టిన గంటలోపు ముర్రుపాలు, 6నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని అలాగే అంగన్వాడి కేంద్రాలలో ఇచ్చే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారన్నారు.కార్యక్రమంలో సర్పంచ్ నక్క ప్రశాంత్,ఉప సర్పంచ్ కోల రాజు,వార్డు మెంబర్లు,అంగన్వాడి టీచర్లు లక్ష్మి,అనిత,హెల్త్ సబ్ సెంటర్ స్టాఫ్ కవిత,రేణుక, లావణ్య,గ్రామ సెక్రెటరీ భరత్, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### తంగడపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రాథమిక పాఠశాలలో

# ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమం

**వాస్తవం : చేవెళ్ల**









ప్రాథమిక పాఠశాల తంగడపల్లి చేవెళ్ల మండలంలో ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచి పామేన రాములు పాల్గొన్నారు సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించడంలో ముందుండాలని బడుగు బలహీన వర్గాల పిల్లలు అన్ని రంగాలలో రాణించాలని ప్రభుత్వ బడుల్లోనే విద్యార్థులకు మంచి బోధన దొరుకుతుందని గ్రామంలోని ప్రజలందరూ ఆలోచించి ప్రభుత్వ బడిని బలోపేతం చేయాలని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థి కేంద్రీకృత బోధన జరుగుతుందని తెలిపారు ఈ సంవత్సరం నుండి మన గ్రామంలో ప్రీ ప్రైమరీ స్కూల్ మొదలైంది కావున నాలుగు సంవత్సరాల పైబడిన పిల్లలందరినీ ప్రీ ప్రైమరీ స్కూల్లో అడ్మిషన్ చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాములు ఉపసర్పంచ్ గోవర్ధన్ ప్రధానోపాధ్యాయులు గోపాల్ వెంకటేష్ జర్నలిస్ట్ గొంగుపల్లి శ్రీపాల్ గ్రామ పెద్దలు గ్రామ చిన్నలు తరలితులుపాల్గొన్నారు







### వ్యక్తి అదృశ్యం

## ఆచూకీ కోసం కుటుంబ సభ్యుల ఆవేదన

**వాస్తవం : మాడుగుల**



మాడుగుల మండల పరిధిలోని చంద్రయన్ పల్లి గ్రామానికి చెందిన మనుపాటి వెంకటమ్మ భర్త.ముత్తయ్య.ఇచ్చిన ఫిర్యా దు ప్రకారం తన కొడుకు.మనపాటి నరేష్ వయస్సు 24 సం వత్సరాలు అతనికి వివాహం గత మూడు సంవత్సరల క్రితం జరిగింది కొన్ని కుటుంబా కలహాలవల్ల ఇంటిలో నుండి 03/ 08/2026 రోజు బయటికి వెళ్లిపోయాడని కుటుంబ సభ్యు లు తెలిపారు. అప్పటి నుండి తిరిగి ఇంటికి రాలేదని. బంధు వులు, ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు స్థానిక మాడ్గుల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు స్వీకరించిన పో లీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారం భించి నట్లు పోలీసులు తెలిపారు.అదృశ్యమైన వ్యక్తి ఆచూకీ గురించి ఎవరికైనా సమాచారం తెలిసి ఉంటే సమీప పోలీస్ స్టేషన్కు లేదా కు టుంబ సభ్యులు అందించిన మొబైల్ నంబర్ 8712 662674 కు తెలియజేయాలని కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేశారు.

### భక్తిశ్రద్ధలతో

## పోచమ్మ తల్లి తొట్టెల ఊరేగింపు



**వాస్తవం : అందోల్**

ఆషాడ మాసం పర్వదినాలను పురస్కరించుకొని అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులో పోచమ్మ తల్లి తొట్టెల ఊరేగింపు అట్టహాసంగా జరిగింది.ఆ వార్డు కౌన్సిలర్ కోరబోయిన సరస్వతి నాని, ఆధ్వర్యంలో ఊరేగింపు ధూమ్ ధామ్గా జరిగింది. డప్పు చప్పుళ్ళు బ్యాండ్ మేళాలతో శివసతుల పూనకాలతో చిత్ర విచిత్ర వేషాధ రనలో నృత్యాలు చేస్తూ భారీ ఊరేగింపు సాగింది. పట్టణంలోని శివాజీ రోడ్, క్లాక్ టవర్, గౌని చౌరస్తా మీదుగా పోచమ్మ టెంపుల్కు చేరింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి మాజీ కౌన్సిలర్ నాని,తుపాకుల సునీల్,పట్లోళ్ల ప్రవీణ్ కుమార్,అల్లే శ్రీకాంత్ గల్లి పెద్దలు దశరథ్,రాజు,శీను,నందు సాయి, వర్మ సత్తయ్య, కాలనీ వాసులు పాల్గొన్నారు.

### వింధ్యవాసిని మాత ఆశీర్వాదం తీసుకున్న

## జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే



**వాస్తవం : జూబ్లీహిల్స్.**

జూబ్లీహిల్స్ నియోజకవర్గం కళ్యాణ్నగర్లోని బి.ఆర్.సి. ఆర్. ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల ప్రాంగణంలో ఉన్న శ్రీ శ్రీ శ్రీ వింధ్యవాసిని మాత దేవాలయంలో ఆషాఢ మాస బోనాల మహోత్సవాలు వైభవంగా నిర్వహించారు.ఈ బోనాల మహోత్సవానికి నిర్వాహకుల పిలుపు మేరకు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే నవీన్ యాదవ్ కి కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సన్మానించారు. అమ్మవారి ఆల యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వింధ్య వాసిని అమ్మ వారి ఆశీర్వాదం తీసుకున్నారు ఎమ్మెల్యే వి .నవీన్ యాదవ్. కళాశాల విద్యార్థిని విద్యార్థులు చేసిన భక్తి నినాదాలతో ఆలయ ప్రాంగణం మొత్తం భక్తిమయమైంది.

# ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్స్‌పై అప్రమత్తంగా ఉండాలి

**పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**సైబర్ నేరాల నివారణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి**

**పతి ఉద్యోగికి సైబర్ భద్రతపై అవగాహన కల్పించాలి**

**వాస్తవం : గోదావరిఖని**





“సురక్షా తిరంగా – సైబర్ స్వతంత్ర తెలంగాణ” ఆగస్టు నెల సైబర్ అవగాహన కార్యక్రమాల్లో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ సైబర్ క్రైమ్ విభాగం ఆధ్వర్యంలో గోదావరిఖని లోని ఇల్లందు క్లబ్‌లో సింగరేణి హెచ్‌ఓడీ అధికారులకు సైబర్ నేరాలు,స్టాక్ మరియు బిజినెస్ ఇన్వెస్ట్‌మెంట్ మోసాలు,డిజిటల్ అరెస్ట్ మోసాలు, ఓటీపీ––కేవైసీ మోసాలు,నకిలీ లింకుల ద్వారా జరిగే మోసాలు,కృత్రిమ మేధ (ఏఐ ) ఆధారిత డీప్‌ఫేక్ మోసాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సైబర్ అవగాహన పోస్టర్లను విడుదల చేసి,పాల్గొన్న వారితో సైబర్ భద్రత ప్రతిజ్ఞ చేయించారు అనంతరం సైబర్ భద్రత,డిజిటల్ సెక్యూరిటీ,ఆన్‌లైన్ మోసాల నివారణపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సింగరేణి ఆర్జీ–1 జీఎం లలిత్ కుమార్ మాట్లాడుతూ,సైబర్ భద్రతపై పోలీసు శాఖ చేపట్టిన ఈ అవగాహన కార్యక్రమం అత్యంత సమయోచితమైందని అన్నారు కార్యక్రమంలో అందించిన సూచనలను సంస్థ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగికి చేరేలా విస్తృత ప్రచారం నిర్వహిస్తామని తెలిపారు.ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ఎవరి ముఖచిత్రం, స్వరాన్నైనా పోలి ఉండే వీడియోలు ఆడియోలు సులభంగా సృష్టించే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు ఉన్నతాధికారులు, స్నేహితులు లేదా బంధువుల పేరుతో వీడియో కాల్స్, వాయిస్ కాల్స్, సోషల్ మీడియా సందేశాలు వచ్చినా వెంటనే నమ్మకుండా వాటి నిజానిజాలను నిర్ధారించుకోవాలని సూచించారు స్నేహితుల సోషల్ మీడియా ఖాతాలు లేదా వాట్సాప్ ద్వారా అత్యవసరంగా డబ్బు పంపాలని వచ్చే సందేశాలను నమ్మి చాలామంది మోసపోయారని భవిష్యత్తులో ఇటువంటి మోసాలు మరింత పెరిగే అవకాశం ఉందని హెచ్చరించారు.ప్రతి అధికారి ముందుగా సైబర్ మోసాలపై అవగాహన పెంచుకుని,తమ ఆధ్వర్యంలోని ఉద్యోగులకు కూడా నిరంతరం అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు.ప్రతి విభాగంలో సైబర్ భద్రతపై చర్చలు నిర్వహించడం ద్వారా మోసాలను గణనీయంగా నివారించవచ్చని పేర్కొంటూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన పోలీసు శాఖకు కృతజ్ఞతలు తెలిపారు.పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సైబర్ భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఈసారి ముఖ్యంగా ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్స్ నివారణపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు.ప్రస్తుతం నమోదవుతున్న సైబర్ నేరాల్లో దాదాపు 30 శాతం ఇన్వెస్ట్‌మెంట్ మోసాలేనని పొదుపు చేసిన డబ్బును పెట్టుబడిగా పెట్టాలనుకునే ఉద్యోగులు పదవీ విరమణ పొందిన ఉద్యోగులు,ఆర్థికంగా స్థిరపడిన వారినే సైబర్ నేరగాళ్లు ప్రధానంగా లక్ష్యంగా చేసుకుంటున్నారని పేర్కొన్నారుప్రజల వ్యక్తిగత వివరాలు,ఆన్‌లైన్ అలవాట్లు సోషల్ మీడియా వినియోగం ఇంటర్నెట్‌లో చేసే శోధనలను విశ్లేషించి వారి మనస్తత్వానికి అనుగుణంగా ఆకర్షణీయమైన ప్రకటనలు పెట్టుబడి అవకాశాల పేరుతో ఉచ్చులోకి దింపుతున్నారని హెచ్చరించారు వేల మందిని సంప్రదించినా ఒక్కరు మోసపోయినా నేరగాళ్లకు భారీ లాభాలు వస్తాయని తెలిపారు.బ్యాంకులో డబ్బు ఉండటం మాత్రమే భద్రత కాదని ఆన్‌లైన్‌లో ప్రతి అడుగులోనూ అప్రమత్తంగా ఉండటమే నిజమైన భద్రత అని స్పష్టం చేశారు.అధిక లాభాల హామీలు,తెలియని లింకులు అనుమానాస్పద యాప్‌లు,పెట్టుబడి ఆహ్వానాల విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరైనా “ఈ విషయం ఎవరికీ చెప్పొద్దు” అని చెబితే అది సైబర్ మోసానికి పెద్ద హెచ్చరికగా భావించాలని అన్నారు. అలాంటి పరిస్థితుల్లో వెంటనే కుటుంబ సభ్యులు సహచరులు లేదా పోలీసులను సంప్రదించాలని సూచించారు సైబర్ మోసానికి గురైనట్లు అనుమానం వచ్చినా డబ్బు నష్టం జరిగినా లేదా జరగకపోయినా వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. త్వరితగతిన ఫిర్యాదు చేస్తే సంబంధిత బ్యాంకు ఖాతాలు ఫోన్ నంబర్లపై చర్యలు తీసుకుని నేరగాళ్లను గుర్తించే అవకాశం పెరుగుతుందని తెలిపారు.సైబర్ నేరాల సమాచారాన్ని దాచిపెట్టకుండా పోలీసులకు తెలియజేయడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతి కార్యాలయంలో అధికారులు హెచ్‌ఆర్ విభాగాలు తమ ఉద్యోగులకు తరచూ సైబర్ భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు ఐదు నిమిషాల అవగాహన కూడా అనేక కుటుంబాలను సైబర్ మోసాల నుంచి రక్షించగలదని తెలిపారు ప్రజలు సంస్థలు,పోలీసు శాఖ పరస్పర సహకారంతో విశ్వసనీయ సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసుకుంటే సైబర్ నేరాలను మరింత సమర్థవంతంగా అరికట్టవచ్చని గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది సైబర్ నేరాల నియంత్రణలో మెరుగైన ఫలితాలు సాధిస్తున్నామని తెలిపారు సైబర్ భద్రత పోలీసుల బాధ్యత మాత్రమే కాదు,ప్రతి పౌరుడి బాధ్యత అప్రమత్తతే సైబర్ మోసాలకు శాశ్వత నివారణ అని పోలీస్ కమిషనర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ బి రామ్‌రెడ్డి,ఆర్జీ–1 జీఎం లలిత్ కుమార్, రామగుండం సైబర్ క్రైమ్ ఏసీపీ రంగారెడ్డి గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్జల్ రామగుండం సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాస్,రాణా ప్రతాప్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వరరావు,సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఎస్‌ఐలు మారుతి క్రాంతి సింగరేణి హెచ్‌ఓడీ అధికారులు సైబర్ క్రైమ్ సిబ్బంది పాల్గొన్నారు

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**ఎగువ మానేరు పరిసర ప్రాంతాల రైతులు,**

**ప్రజలకు తెలియజేయాలి**

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**ఎగువ మా ప్రాజెక్టును పరిశీలించిన జిల్లా కలెక్టర్,**

**ఎస్పీ మహేష్ బి.గితే**

**వాస్తవం : గంభీరావుపేట**



జిల్లాలోని గంభీరావుపేట మండలంలోని ఎగువ మానేరు ప్రాజెక్ట్ వద్ద నీటి పారుదల, రెవెన్యూ, పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.గంభీరావుపేట మండలం నర్మాల వద్ద ఉన్న ఎగువ మానేరు ప్రాజెక్ట్ ను బుధవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి. గితే, నీటి పారుదల శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం, ఎగువ నుంచి వరద తదితర అంశాలపై జిల్లా నీటి పారుదల శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆరా తీశారు.ఎగువ మానేరు ప్రాజెక్ట్ లోకి ప్రస్తుతం కూడవెల్లి, పాల్వంచ వాగుల నుంచి ఇన్ ఫ్లో లేదని, ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 2 టీఎంసీలు కాగా, ప్రస్తుత నీటి మట్టం 1. 6 టీఎంసీల నీరు ఉందని నీటి పారుదల శాఖ అధికారులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ....ఎగువ మానేరు ప్రాజెక్ట్ లోకి వరద చేరి పూర్తి స్థాయి నీరు నిండే అవకాశం ఉందని, నీటి పారుదల శాఖ, రెవెన్యూ, పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నీటి మట్టాన్ని పరిశీలిస్తూ.. ప్రాజెక్ట్ పరిధిలోని గ్రామాల రైతులు, ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారం చేరవేయాలని ఆదేశించారు. ప్రాజెక్ట్ మత్తడి పారితే పోలీస్, రెవెన్యూ అధికారులు బారికేడ్లు ఏర్పాటు చేసి.. రాకపోకలను నియంత్రించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. ఈపరిశీలనలో సిరిసిల్ల ఆర్ డి ఓ శ్రీధర్ బాబు, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి దయాకర్, ప్రశాంత్, తహసీల్దార్ మారుతి, సి ఐ వెంకటేష్, స్థానిక ఎస్సై శ్రీకాంత్, సర్పంచ్ అర్చన, పాల్గొన్నారు.




జన్మదినోత్సవాలు,
పదవీ విరమణ
శుభాకాంక్షలు
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190



# బైరాన్‌పల్లిలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

**వాస్తవం : మద్దూరు**

ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా బుధవారం దూల్మిట్ట మండల పరిధిలోని బైరాన్‌పల్లి గ్రామంలో సర్పంచ్ బర్మా రాజమల్లయ్య ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బర్మా రాజమల్లయ్య మాట్లాడుతూ..ముర్రుపాలు కేవలం పాలు కావు, ప్రకృతి బిడ్డకు అందించే తొలి అమృతం,తొలి రక్షణ కవచం అని అన్నారు.తల్లి పాలు బిడ్డ భవిష్యత్ ఆరోగ్యానికి బంగారు బాటలు వేస్తాయని, ముర్రుపాలు బిడ్డకు లభించే అత్యంత సహజమైన, శక్తివంతమైన తొలి వ్యాధి నిరోధక టీకాగా భావించవచ్చని పేర్కొన్నారు. బిడ్డను అనేక రోగాల బారి నుంచి రక్షించడంలో ముర్రుపాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. అలాగే, తల్లిపాలు ఇవ్వడం అనేది కేవలం పోషకాహారం అందించడం మాత్రమే కాకుండా తల్లి--బిడ్డల మధ్య బంధాన్ని మరింత దృఢపరిచే పవిత్ర ప్రక్రియ అని వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కటుకూరి రాజు, పాలకవర్గ సభ్యులు పుప్పాల సింధుప్రియ కనకరాజు, జీపీఓ వెంకటేష్, ఫీల్డ్ అసిస్టెంట్ ఎర్రబచ్చల ఉమేష్, అంగన్ వాడీ టీచర్లు మయోజ్ విజయ, మన్యం స్వరూప, వీవోఏలు బండి పద్మ, పులిగిల్ల రేణుక, ఏఎన్ఎం రత్నకుమారి, ఆశా వర్కర్లు దానమ్మ, ఎర్రబచ్చల ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.



# తల్లిపాలు బిడ్డకు శ్రేష్టమైనవి

**సిడిపిఓ మంజులిక**



**వాస్తవం : ఆందోల్.**

తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేష్టమైనవని బిడ్డ పుట్టగానే తల్లిపాలు పట్టడంతో ఎంతో మేలు జరుగుతుందని జోగిపేట సిడిపిఓ మంజులికా అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా జోగిపేట అంగన్వాడి సెంటర్లో తల్లిపాల వారోత్సవాలు జరిగాయి. ఇందులో ఆమె హాజరయ్యిమాట్లాడారు. బిడ్డ పుట్టిన వెంటనే ముర్రిపాలు తాగించా లని పేర్కొన్నారు. అనంతరం పిల్లలకు అన్నప్రాసవన చేశారు. ప్రతి పిల్లలను అంగన్వాడీలో చేర్పించాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చిట్టిబాబు, కాంగ్రెస్ నాయకులు బేగరీ అనిల్ కుమార్, సై లేని, సిడిపిఓ మంజులిక, సూపర్వైజర్ అమృతవాణి,టీచర్లు సరిత,సావిత్రి,ఆయా నజ్నీను, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వాటర్ ప్లాంట్ ను సద్వినియోగం చేసుకోవాలి

**నూతన వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన సర్పంచ్ నాగయ్య**

**వాస్తవం : అడ్డగూడూరు**

వాటర్ ప్లాంట్ ను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మానాయికుంట గ్రామ సర్పంచ్ దేశబోయిన నాగయ్య అన్నారు.బుధవారం మండల పరిధిలోని మానాయికుంట గ్రామంలో గ్రామపంచాయతీ నిధులతో రూ.2 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన వాటర్ ప్లాంట్‌ను గ్రామసర్పంచ్ నాగయ్య చేతుల మీదుగా ప్రారంభించి మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే ఉద్దేశంతో వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చాలా కాలంగా గ్రామంలో వాటర్ ప్లాంట్ లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,గ్రామ ప్రజలు నీటిని వృధా చేయకుండా వాటర్ ప్లాంట్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సౌకర్యం కల్పించిన సర్పంచ్ నాగయ్య, పంచాయతీ సెక్రటరీ కిరణ్‌కు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కడారి లింగమల్లు, పంచాయతీ సెక్రటరీ కిరణ్, వార్డు సభ్యులు మార్త వెంకన్న, మహేష్, యాదయ్య, కడారి రేణుక, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీశైలం, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కడారి సైదులు, గ్రామశాఖ అధ్యక్షుడు కొమ్మనబోయిన మహేష్, వెంకన్న, హరీష్, రవి, ప్రశాంత్, శ్రీను, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# పుట్టిన ప్రతి బిడ్డకు తప్పనిసరిగా తల్లిపాలు ఇవ్వాలి

**ఐసిడిఎస్ ఎక్స్టెన్షన్ అధికారి వనిత**



**వాస్తవం : ఎల్లారెడ్డిపేట**

ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ఎల్లారెడ్డిపేట మండలంలోని గొల్లపల్లి సెక్టర్ పరిధిలోని అల్మాస్పూర్ గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ ఎక్స్టెన్షన్ అధికారి వనిత మాట్లాడుతూ, పుట్టిన ప్రతి శిశువుకు తప్పనిసరిగా తల్లిపాలు ఇవ్వాలని బాలింతలకు సూచించారు.తల్లి పాలలోనే బిడ్డకు అవసరమైన అన్ని పోషకాలు సమృద్ధిగా ఉంటాయని, బిడ్డ పుట్టిన గంటలోపే ముర్రుపాలు (కొలస్ట్రం) ఇవ్వాలని తెలిపారు. మొదటి ఆరు నెలల పాటు తల్లి పాలు మాత్రమే ఇవ్వాలని, ఈ కాలంలో అదనపు ఆహారం లేదా నీరు అవసరం లేదని స్పష్టం చేశారు.ఆగస్టు 1 నుంచి 7వ తేదీ వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్న వనిత, తల్లిపాల ప్రాముఖ్యత, పాలిచ్చే సరైన విధానం, బాలింతలు తీసుకోవాల్సిన పోషకాహారం, తల్లిపాలపై ఉన్న అపోహలు, సందేహాలపై మహిళలకు అవగాహన కల్పించారు. బిడ్డ పుట్టిన వెంటనే తల్లి వద్దకు చేర్చి పాలిచ్చే ప్రక్రియ ప్రారంభించాలని సూచించారు.

# చీర్లవంచలో రక్తపోటు

**వాస్తవం : వేములవాడ**

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో రక్త పోటు పై అవగాహన కార్యక్రమాన్ని వేములవాడ మండలంలోని చీర్లవంచ గ్రామంలో బుధవారం డిప్లొమా ఇన్ హెల్త్ ప్రమోషన్ అండ్ ఎడ్యుకేషన్ శిక్షణార్థి సరోజన ఆధ్వర్యంలో అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కిరణ్మయి అధ్యక్షత వహించి మాట్లాడుతూ ...రక్త పోటు నియంత్రణ లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ... అధిక రక్త పోటు నిశ్శబ్దంగా శరీరాన్ని దెబ్బతీసే వ్యాధి అని, 30 సంవత్సరాలు దాటిన వారు క్రమం తప్పకుండా రక్తపోటును పరీక్షించుకోవాలని సూచించారు. సమతుల్య ఆహారం తీసుకోవడం, ఉప్పు వినియోగాన్ని తగ్గించడం, ప్రతిరోజూ వ్యాయామం చేయడం, ధూమపానం, మద్యపానానికి దూరంగా ఉండడం ద్వారా రక్తపోటును నియంత్రించవచ్చని తెలిపారు.డిప్లొమా ఇన్ హెల్త్ ప్రమోషన్ అండ్ ఎడ్యుకేషన్ శిక్షణార్థి సరోజన మాట్లాడుతూ...రక్తపోటు లక్షణాలు,కారణాలు, నివారణ చర్యలు, చికిత్స, జీవనశైలిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ శేఖర్,గ్రామ కార్యదర్శి నీరజ,సూపర్ వైజర్ కవిత. డిడి యం కార్తీక్, వార్డు సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# వెంకటరావుపేట అంగన్ వాడీ కేంద్రానికి విద్యుత్ కనెక్షన్ మంజూరు

**వాస్తవం : కోనరావుపేట**

కోనరావుపేట మండలం వెంకటరావుపేట గ్రామ ప్రభుత్వ పాఠశాలలోని అంగన్ వాడీ కేంద్రానికి ఐసీడీఎస్ ఆధ్వర్యంలో రూ.3 లక్షల విలువైన సింగిల్ ఫేజ్ కనెక్షన్ కు మంజూరు చేసిన జిల్లా కలెక్టర్, టీఎస్ ఎన్ పిడీసీఎల్ లకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ మంజూరుకు సహకరించిన గ్రామ సర్పంచ్ మంతెన గీతాంజలి – సంతోష్‌కి, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులకు, అలాగే అధికారులను ఒప్పించి మెప్పించిన ఈ పనిని సాధించడంలో విశేష కృషి చేసిన మాజీ సెస్ ప్రతినిధి శ్రీ మంతెన గ్యాస్ మల్లేశంకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ మంతెన గీతాంజలి –సంతోష్, ఉప సర్పంచ్ బుట్టి వంశీ, అంగన్ వాడీ ఉపాధ్యాయురాలు మనెమ్మ, వార్డ్ సభ్యులు జోరీగల మల్లేశం, పులిసే రాజు, సతీష్ సార్, బుట్టి రమేష్,మంతెన మల్లేశం,మ్యాకల ప్రేమ్,తదితరులు పాల్గొన్నారు.



# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్

**ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు అభినందనలు**

**వాస్తవం వర్ధన్నపేట**

సహృదయ సేవా ట్రస్ట్ లయన్స్ క్లబ్ ఆఫ్ వరంగల్ ట్రైసిటీ ప్రెసిడెంట్ మహ్మద్ మహబూబ్ అలీ ఆధ్వర్యంలో వర్ధన్నపేట మండలం కట్ర్యాల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో పెద్ద పరిధిలోని మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించబడింది. ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కె.ఆర్. నాగరాజు ముఖ్య అతిథి గామెగా క్యాంప్‌ను ప్రారంభించారు.క్యాంప్‌లో కంటి పరీక్షలు, రక్తపరీక్షలు సహా అనేక ఆరోగ్య సేవలు ఉచితంగా అందించ బడ్డాయి. ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ, పట్టణాలకు వెళ్లి ఖరీదైన వైద్యం పొందలేని గ్రామీణ పేదల కోసం ఇలాంటి హెల్త్ క్యాంప్స్ అనేక ప్రయోజనాలు కలిగిస్తాయన్నారు. లయన్స్ క్లబ్ ద్వారా గ్రామస్థులకు ఉచిత వైద్యం అందించడం సేవాభావానికి ఉదాహరణని, ఆరోగ్య అవగాహన పెరగడంలో, వ్యాధులను ముందుగానే గుర్తించి సకాలంలో చికిత్స అందించడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. అమ్మానంతరం ఎమ్మెల్యే స్వయంగా కూడా కంటి, రక్తపరీక్షలు చేయించుకుని పరీక్షల తర్వాత అందుబాటులో ఉంచిన మందులు పంపిణీ చేశారు. రక్తదానం చేసిన యువకులకు సర్టిఫికెట్లు అందజేయబడినట్లు సమాచారం.ఈ కార్యక్రమంలో ముఖ్య స్థానిక నాయకులు, సర్పంచులు, కార్యకర్తలు



ఉదాత్తంగా పాల్గొన్నారు మండల అధ్యక్షులు పోశాల వెంకన్న, మార్కెట్ కమిటీ చైర్మన్ నరకుడు వెంకటయ్య, మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి,ఐనవోలు దేవస్థానం చైర్మెన్ ప్రభాకర్ గౌడ్, పట్టణ అధ్యక్షులు ఈగ దామోదర్, మాజీ మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, మండల బ్లాక్ మాజీ అధ్యక్షులు అబ్బిడి రాజిరెడ్డి, మండల మహిళ అధ్యక్షురాలు అరుణ, మండల మహిళ బ్లాక్ అధ్యక్షురాలు సునీత, మండల యువత అధ్యక్షుడు భాను ప్రసాద్,గ్రామ ఉప సర్పంచ్ రవీందర్, గ్రామశాఖ మాజీ అధ్యక్షులు సతీష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు దామెర ప్రశాంత్ తదితరులు.క్యాంప్ ద్వారా ప్రజారోగ్య సేవలు అందిస్తూ లయన్స్ క్లబ్ ఆఫ్ వరంగల్ ట్రైసిటీకి ఎమ్మెల్యే ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# మృతుడి కుటుంబానికి అండగా ఉంటా

**ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

**వాస్తవం : వర్ధన్నపేట**

వర్ధన్నపేట మండలం కట్ర్యాల గ్రామానికి చెందిన నునుక వెంకటయ్య ఇటీవల మరణించిన నేపథ్యంలో, వర్ధన్నపేట శాసనసభ్యుడు, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు బుధవారం వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.కేఆర్ నాగరాజు మాట్లాడుతూ, "ఈ కష్ట సమయాల్లో మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం. కుటుంబానికి అవసరమైన ప్రభుత్వ పరమైన సహాయం అందించడానికి అధికారులను ఆదేశిస్తాను. కుటుంబ సభ్యులు ఏదైనా సహాయం కోసం నా కార్యాలయాన్ని సంప్రదించవచ్చు" అని వ్యాఖ్యానించారు.మృతుడి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, "వెంకటయ్య మంచి మనిషి. ఆయన మరణం మాకు తీరని లోటు.ఎమ్మెల్యే వచ్చి పరామర్శించడం మాకు ధైర్యాన్ని ఇచ్చింది" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు



పోశాల వెంకన్న, మార్కెట్ కమిటీ చైర్మన్ నరకుడు వెంకటయ్య, మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి, ఐనవోలు దేవస్థానం చైర్మన్ ప్రభాకర్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు ఈగ దామోదర్, మాజీ మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, మండల బ్లాక్ మాజీ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, మండల మహిళ అధ్యక్షురాలు అరుణ,మండల మహిళ బ్లాక్ నాయకురాలు సునీత, మండల యూత్ అధ్యక్షుడు భాను ప్రసాద్, గ్రామ ఉపసర్పంచ్ రవీందర్, గ్రామశాఖ మాజీ అధ్యక్షులు సతీష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు దామెర ప్రశాంత్ సహా నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయిలో ముఖ్య నాయకులు, సర్పంచులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికులను ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే



**తాత్కాలిక పారిశుధ్య సిబ్బందికి తొలి నెల జీతాల చెక్కు అందజేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

**వాస్తవం : వర్ధన్నపేట**

వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలో పారిశుధ్య సిబ్బంది కొరతను తీర్చేందుకు వరంగల్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కొత్తగా 8 మంది తాత్కాలిక పారిశుధ్య కార్మికులను నియమించడం జరిగింది.ఈ నేపథ్యంలో కొత్తగా విధుల్లో చేరిన సిబ్బందికి తొలి నెల జీతాల చెక్కులను వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు బుధవారం అందజేశారువర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నాగరాజు కొత్త సిబ్బందికి జీతాల చెక్కులు అందజేసి, శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,పట్టణ పరిశుభ్రత మరియు ప్రజారోగ్య పరిరక్షణలో మున్సిపల్ కార్మికుల పాత్ర కీలకమని అన్నారు.ఎండ, వానలను లెక్కచేయకుండా ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించేందుకు కార్మికులు నిరంతరం శ్రమిస్తున్నారని కొనియాడారు కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు బెజ్జం పాపారావు, మలోతు దేవేందర్, తిరుపెల్లి వాణి, మార్కెట్ కమిటీ చైర్మన్ నరకుడు వెంకటయ్య, పట్టణ అధ్యక్షులు ఈగ దామోదర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోశాల వెంకన్న, మాజీ మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడి రాజిరెడ్డి, మండల యూత్ అధ్యక్షులు భాను ప్రసాద్, సీనియర్ నాయకులు కీమా నాయక్, ఐక్యతట్ల రాజ్ యాదవ్, నేతవత్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు

**నూతన తహసిల్దార్**

# భవన నిర్మాణానికి భూముల పరిశీలన



**వాస్తవం : మద్దూరు**

దూల్మిట్ట మండల కేంద్రంలో నూతన తహశీల్దార్ కార్యాలయ భవన నిర్మాణానికి ప్రభుత్వం భూమి కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేస్తున్న నేపథ్యంలో బుధవారం ఆర్డీవో ప్రతిపాదిత స్థలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలకు అనువైన స్థలాన్ని ఎంపిక చేయడానికి రైతు వేదిక సమీపంలోని సర్వే నంబర్లు 252,253లోని భూమిని పరిశీలించారు.అనంతరం లింగాపూర్ గ్రామ శివారులో ఉన్న సర్వే నంబర్ 231లోని ప్రభుత్వ భూమిని కూడా సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు.ఈ సందర్భంగా స్థలాల విస్తీర్ణం, భూమి స్వరూపం,రహదారి అనుసంధానం,ప్రజలకు అందుబాటు, భవిష్యత్‌లో కార్యాలయ విస్తరణకు ఉన్న అవకాశాలు,ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా అనే అంశాలపై ఆర్డీవో సంబంధిత అధికారులతో చర్చించారు.అవసరమైన వివరాలను రెవెన్యూ అధికారుల నుంచి సేకరించి, సాంకేతిక అంశాలపై కూడా ఆరా తీశారు. పరిశీలించిన స్థలాలకు సంబంధించిన పూర్తి నివేదికను సిద్ధం చేసి ఉన్నతాధికారులకు సమర్పించనున్నట్లు అధికారులు తెలిపారు. నివేదిక ఆధారంగా తుది నిర్ణయం తీసుకుని నూతన తహశీల్దార్ కార్యాలయ భవన నిర్మాణానికి భూమి కేటాయింపు ప్రక్రియ ముందుకు సాగే అవకాశం ఉందని అధికార వర్గాలు పేర్కొన్నాయి.నూతన తహశీల్దార్ కార్యాలయ భవనం నిర్మాణం పూర్తయితే మండల ప్రజలకు రెవెన్యూ సేవలు మరింత మెరుగ్గా అందడంతో పాటు, సిబ్బందికి కూడా మెరుగైన కార్యాలయ వసతులు కల్పించబడనున్నాయి.ఈ పరిశీలనలో తహశీల్దార్,రెవెన్యూ అధికారులు, సర్వేయర్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

**గుండ్ల సింగారం ఇందిరమ్మ కాలనీలో**

# చెత్త సమస్యతో ప్రజల తీవ్ర ఇబ్బందులు



**వాస్తవం : హనుమకొండ**

జిల్లా గుండ్ల సింగారం ఇందిరమ్మ కాలనీలో కొందరు వ్యక్తులు రోడ్డుపై ఇష్టానుసారంగా చెత్తను వేస్తుండటంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.చెత్త పేరుకుపోవడం వల్ల దోమలు విపరీతంగా పెరిగి ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారింది. చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలు ఎక్కువగా ఇబ్బందులు పడుతున్నారు.ఈ సమస్యపై పలుమార్లు మున్సిపాలిటీ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. వెంటనే రోడ్డుపై ఉన్న చెత్తను తొలగించి, ఇకపై ఎవరూ రోడ్డుపై చెత్త వేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు సంబంధిత అధికారులను కోరుతున్నారు.ఈ సమస్యను జిల్లా అధి.కారులు మరియు మున్సిపల్ అధికారులు అత్యవసరంగా పరిశీలించి శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

జర్నలిస్ట్ సంక్షేమ సంఘం
Red 914/2015
జర్నలిస్టు సంక్షేమమే పరమావధిగా
జర్నలిస్టు హక్కుల కోసం....
వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...
సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం॥ 9618616110

# జైపూర్ మండల కేంద్రంలో కొమురం భీమ్ విగ్రహావిష్కరణ

### కొమురం భీమ్ ఆశయాల సాధనే ప్రభుత్వ లక్ష్యం

### మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి

**వాస్తవం : జైపూర్**

రాష్ట్రంలో సమర్థవంతమైన ప్రజాపాలన అందిస్తూ అన్ని వర్గాల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, గనుల శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. బుధవారం మంచిర్యాల జిల్లా జైపూర్ మండల కేంద్రంలో ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొమురం భీమ్ విగ్రహాన్ని ఆయన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అధికారులు, ఆదివాసీ నాయకులతో కలిసి ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ 'జల్–జంగల్–జమీన్' హక్కుల కోసం కొమురం భీమ్ చేసిన వీరోచిత పోరాటం తరతరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. భావితరాలకు ఆయన చరిత్రను అందించేందుకు ఈ విగ్రహాన్ని నెలకొల్పడం అభినందనీయమని కొనియాడారు. ఆదివాసీల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి ఒక్కోదానికి రూ. 20 లక్షలు మంజూరు చేస్తున్నామని తెలిపారు. జైపూర్ మండలంలో స్థల కేటాయింపుపై పరిశీలన జరపాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ. 10 లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ సేవలు, రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ వంటి పథకాలు విజయవంతంగా అమలవుతున్నాయని మంత్రి వివరించారు. స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని ఈ నెల 15 నుంచి అర్హులైన లబ్ధిదారులకు కొత్త సామాజిక భద్రతా పెన్షన్లు అందజేస్తామని ప్రకటించారు. నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు వేగవంతంగా సాగుతోందని, చెన్నూర్ నియోజకవర్గంలో ఇప్పటికే వెయ్యి ఇళ్లు పూర్తయ్యాయని తెలిపారు. రోడ్లు, మురుగు కాలువలు, ఇతర మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. యువతకు అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా శిక్షణ ఇస్తున్నామని, ఉపాధి కోసం జర్మన్ భాషలోనూ శిక్షణ ఇచ్చి విదేశాల్లో ఉద్యోగాలు సాధించేలా ప్రోత్సహిస్తున్నామని వెల్లడించారు. జైపూర్‌లో కొమురం భీమ్ విగ్రహం ఏర్పాటు చేయడం గిరిజన సమాజానికి ఎంతో గౌరవప్రదమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఆర్.ఓ ఎఫ్.ఆర్ చట్టం ద్వారా అర్హులైన గిరిజనులకు పోడు భూములపై సాగు హక్కులు కల్పించామని, ప్రభుత్వం అందిస్తున్న పథకాలను అటవీ ప్రాంత వాసులకు పూర్తిస్థాయిలో చేరవేస్తున్నామని తెలిపారు. జిల్లాలో అటవీ విస్తీర్ణం పెంచేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ వనజా రెడ్డి, ఎంపీడీవో శ్రీపతి బాపు, ఆదివాసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గంజి రాజన్న, జైపూర్ సర్పంచ్ కూన భాస్కర్, ఉప సర్పంచ్ శ్రవణ్ కుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు విశ్వంబర్ రెడ్డి తో పాటు వివిధ శాఖల అధికారులు,గిరిజన సంఘాల నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు

### నర్సాయిపల్లి అంగన్వాడి కేంద్రంలో అవగాహన కార్యక్రమం



**వాస్తవం : మద్దూరు**

ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా బుధవారం మండలంలోని నర్సాయిపల్లి గ్రామ అంగన్వాడి కేంద్రంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ డేబోరా రాణి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మద్దూరు మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు,నర్సాయిపల్లి గ్రామ సర్పంచ్ శనిగరం సత్యనారాయణ,ఐసీడీఎస్ సూపర్వైజర్ డేబోరా రాణి మాట్లాడుతూ... పుట్టిన వెంటనే శిశువుకు ముర్రుపాలు తాగించడం ద్వారా రోగ నిరోధక శక్తి పెరుగుతుందని, శిశువు ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు తల్లిపాలు ఎంతో అవసరమని తెలిపారు. బిడ్డ పుట్టిన మొదటి ఆరు నెలల పాటు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు. తల్లులు సమతుల్యమైన, పోషకాహారాన్ని తీసుకోవడం ద్వారా శిశువుకు నాణ్యమైన తల్లిపాలు అందుతాయని వివరించారు. తల్లిపాలు శిశువుకు సంపూర్ణ ఆహారమని, తల్లి–బిడ్డల ఆరోగ్య పరిరక్షణలో వాటి పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు బాలమణి,రిలయన్స్ ఫౌండేషన్––క్రై సంస్థ ప్రతినిధి భార్గవి, అంగన్వాడి సిబ్బంది, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నాటు సారాయిపై ఎక్సైజ్ ఉక్కుపాదం

### 9మంది అరెస్ట్..33 లీటర్ల సారా స్వాధీనం

### 1,400 లీటర్ల చక్కర పానకం ధ్వంసం

**వాస్తవం-కాటారం :**

నాటు సారాయి నిర్మూలనకు ఎక్సైజ్ శాఖ చేపట్టిన ప్రత్యేక దాడుల్లో 9 మంది నిందితులు అరెస్టయ్యారు. 8 కేసులు నమోదు చేసి, 33 లీటర్ల నాటు సారాయిని స్వాధీనం చేసుకున్నారు. సారా తయారీకి సిద్ధంగా ఉంచిన 1,400 లీటర్ల చక్కర పానకాన్ని ధ్వంసం చేశారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ హెచ్. దత్తురాజ్ గౌడ్, జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి బి. కిరణ్ ఆదేశాల మేరకు కాటారం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్, హైదరాబాద్ స్టేట్ టాస్క్ ఫోర్స్,జయశంకర్ భూపాలపల్లి జిల్లా టాస్క్ ఫోర్స్ సంయుక్తంగా బుధవారం ఈ దాడులు నిర్వహించాయి. మహాముత్తారం మండలంలోని రెడ్డిపల్లి, పెగడపల్లి, యత్నారం, ముకునూర్,పలిమెల మండలంలోని సర్వాయిపేట,పలిమెల, మహాదేవపూర్ మండలంలోని అంబటిపల్లి, సూరారం గ్రామాల్లో నాటు సారాయి తయారీ స్థావరాలపై సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా 8 కేసులు నమోదు చేసి, 9 మందిని అదుపులోకి తీసుకున్నారు. 33 లీటర్ల నాటు సారాయిని స్వాధీనం చేసుకోగా,సారా తయారీ కోసం నిల్వ ఉంచిన 1,400 లీటర్ల చక్కర పానకాన్ని ధ్వంసం చేశారు. దాడుల అనంతరం ఆయా గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించిన అధికారులు నాటు సారాయి తయారీ,రవాణా,నిల్వ,విక్రయం చట్టరీత్యా శిక్షార్హమైన నేరాలని ప్రజలకు వివరించారు. ఇటువంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ దాడుల్లో కాటారం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ బాదావత్ కిష్టయ్య, జిల్లా టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ ఎస్. రాజ సమ్మయ్య, స్టేట్ టాస్క్ ఫోర్స్ ఎస్సై శోభ, ట్రైనీ ఎస్సై విజయ్ కుమార్,ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.



# విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి



**వాస్తవం : చిగురుమామిడి**

మండలంలోని సుందరగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం గ్రామానికి చెందిన సాఫ్ట్ వేర్ ఉద్యోగి దేవులపల్లి వినయ్ ప్రసాద్ 10వ తరగతి విద్యార్థులకు డిక్షనరీలు,లైబ్రరీ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వినయ్ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు చదువులో రాణించాలన్నారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఉద్యోగాల పోటీ పరీక్షల్లో ప్రతిభ చూపి ఉన్నత పదవులను చేపట్టాలని ఆకాంక్షించారు. గ్రామీణ విద్యార్థుల నైపుణ్యాలను పెంచేందుకు త్వరలోనే పాఠశాలలో ఆధునిక డిజిటల్ లైబ్రరీని ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టాటా ఏఐఏ కరీంనగర్ బ్రాంచ్ మేనేజర్ కాశబోయిన వీరాస్వామి పాల్గొని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెస్ అగర్వాల్ పరిశ్రమను నిలిపివేయాలని కార్యదర్శికి వినతి

### జనసేన నాయకులు కమ్మరి శ్రీనివాస్

**వాస్తవం : మనోహరాబాద్:**

మనోహరాబాద్ మండల్ రంగాయిపల్లి గ్రామంలోని ఎమ్మెస్ అగర్వాల్ స్టీల్ పరిశ్రమను నిలిపివేయాలని కోరుతూ గజ్వేల్ నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జ్ కమ్మరి శ్రీనివాస్,స్థానిక నాయకులతో కలిసి బుధవారం గ్రామపంచాయతీ కార్యదర్శి రమేష్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిశ్రమ నుండి వెలువడుతున్న కాలుష్యం వల్ల గ్రామస్తులు ఎన్నో ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని,పరిశ్రమ నుండి ప్రజల ప్రాణాలు కాపాడాలంటూ,వీలైనంత త్వరగా పరిశ్రమను గ్రామాల మధ్య నుండి దూరంగా తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని పలు మండలాల జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మెరుగైన పాత్రికేయం కోసం..జర్నలిస్టుల హక్కుల సాధనకు
బలమైన గొంతుకగా ఉన్న సీనియర్ జర్నలిస్ట్
మానసాని కృష్ణా రెడ్డి జాతీయ అధ్యక్షులుగా ఉన్న
జర్నలిస్టుల సంక్షేమ సంఘం (జెఎస్ఎస్)లో నేడే సభ్యులుగా చేరండి..చేర్పించండి
వాట్సాప్ చేయండి:8074124190


మానసాని కృష్ణా రెడ్డి, జెఎస్ఎస్ జాతీయ అధ్యక్షులు ,9618616110

## ప్రజల భద్రతను బలోపేతం చేయడమే లక్ష్యం

# డయల్ 112 ప్రారంభం

- అందుబాటులోకి 18 రకాల సేవలు
- డ్రోన్ టీమ్‌ను సైతం ఏర్పాటు చేస్తాం
- టెక్నాలజీ పోలీసింగ్‌ను అమల్లోకి తెస్తాం

**తెలంగాణ రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్**



**తెలంగాణలో డయల్ 112 సేవలను రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడారు. డయల్ 112 ద్వారా 18 రకాల సేవలు అందుబాటులోకి వస్తాయని వెల్లడించారు.**

**హైదరాబాద్, ఆగస్టు 5 :** తెలంగాణలో డయల్ 112 సేవలను రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడారు. డయల్ 112 ద్వారా 18 రకాల సేవలు అందుబాటులోకి వస్తాయని వెల్లడించారు. న్యాయసాయం, వైద్యసాయం, సైబర్ సాయం అనేక సమస్యల పరిష్కారాలకు డయల్ 112 పరిష్కార మార్గమని వ్యాఖ్యానించారు. డయల్ 112కు ఫోన్ చేసినప్పుడు పోలీసులు దానిని ఎట్టి పరిస్థితుల్లోనూ తిరస్కరించడానికి వీల్లేదని స్పష్టం చేశారు. ఒకే వ్యవస్థలోకి పోలీస్, ఫైర్, అంబులెన్స్ సేవలు,టీజీఐసీసీసీ నుంచి డయల్ 112 సేవలను పర్యవేక్షిస్తామని డీజీపీ తెలిపారు. ప్రజల భద్రత, అత్యవసర స్పందన సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేయడమే తమ లక్ష్యమని వెల్లడించారు. డయల్ 112 ఫోన్ రాగానే కాలర్ లొకేషన్ కోసం అడ్వాన్స్ ఆల్స్ వాడుతున్నా మని పేర్కొన్నారు. డ్రోన్ బెస్ట్ టెక్నికల్ సిస్టంను త్వరలోనే తెలంగాణ పోలీసులు ఉపయోగిస్తారని వివరించారు. డ్రోన్ టీమ్‌ను సైతం ఏర్పాటు చేయబోతున్నామని చెప్పుకొచ్చారు. డయల్ 112 అనేది 3.0 వర్షన్‌గా ఉంటుందని తెలిపారు .యువ ఏపీఎస్‌లు, ఏఐ టెక్నాలజీ వాడే వారిని ఇందులో భాగస్వామ్యం చేయ బోతున్నామని డీజీపీ ఆనంద్ పేర్కొన్నారు. బేసిక్ పోలీసింగ్ లాగా టెక్నాలజీ పోలీసింగ్‌ను అమల్లోకి తీసుకువస్తున్నామని వ్యాఖ్యానించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ టవర్ – బీలో రెండు ఫ్లోర్‌లను డయల్ 112కి కేటాయించామని తెలిపారు. డయల్ 100ను 2013లో కొంపల్లిలో జీవీకే వారి సాయంతో ప్రారంభించామని ప్రస్తావించారు. వివిధ అత్యవసరాలకు ఒకే నంబర్ ఉండాలని గతంలో కేంద్ర ప్రభుత్వం సూచించిందని వెల్లడించారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత టెక్నికల్ డెవలప్‌మెంట్ చేస్తూ వచ్చామని అన్నారు. ఇటీవల ఏఐ వచ్చాక అనేక పనులు సులువుగా అయిపోతున్నాయని డీజీపీ ఆనంద్ వెల్లడించారు.

**ప్రజల భద్రత, అత్యవసర స్పందన సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేయడమే తమ లక్ష్యమని వెల్లడించారు. డయల్ 112 ఫోన్ రాగానే కాలర్ లొకేషన్ కోసం అడ్వాన్స్ ఆల్స్ వాడుతున్నా మని పేర్కొన్నారు. డ్రోన్ బెస్ట్ టెక్నికల్ సిస్టంను త్వరలోనే తెలంగాణ పోలీసులు ఉపయోగిస్తారని వివరించారు. డ్రోన్ టీమ్‌ను సైతం ఏర్పాటు చేయ బోతున్నామని చెప్పుకొచ్చారు. డయల్ 112 అనేది 3.0 వర్షన్‌గా ఉంటుందని తెలిపారు .యువ ఏపీఎస్‌లు, ఏఐ టెక్నాలజీ వాడే వారిని ఇందులో భాగస్వామ్యం చేయ బోతు న్నామని డీజీపీ ఆనంద్ పేర్కొన్నారు.**

## యువత, విద్యార్థుల ఆందోళనలపై

# సంయమనంతో వ్యవహరించాలి

### సుప్రీంకోర్టు సూచన

**ఢిల్లీ :** విద్యార్థులు, యువత ఆందోళనలు చేస్తున్నప్పుడు, అవి ఉద్రిక్తంగా మారినప్పుడు వారిపై దూకుడుగా వ్యవహరించి, అణిచివేసే బదులు సంయమనంతో వ్యవహరించాలని సుప్రీంకోర్టు భద్రతా బలగాలకు సూచించింది. వారికి కౌన్సెలింగ్ ఇవ్వాలని, వీలైనంతవరకు సంయమనంతోనే వ్యవహరించాలని సూచించింది. జూలై 20న సీజేపీ ఆధ్వర్యంలో జరిగిన సంసద్ చలో సందర్భంగా తలెత్తిన ఘర్షణలు, హింస నేపథ్యంలో నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది.సుప్రీం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చి, వి మోహన ఆధ్వర్యంలోని బెంచ్ విచారణ జరిపింది. ఇప్పటికే ఈ అంశంపై దాఖలైన పాత పిటిషన్లతో కలిపి, కొత్త పిటిషన్‌ను కూడా కోర్టు విచారించనుంది. రిటైర్డ్ ఎయిర్ ఫోర్స్ అధికారి మనీష్ కుమార్ సోలంకి తాజా పిటిషన్ దాఖలు చేశాడు. ఆయన తరఫున రిజ్వాన్ అహ్మద్ కోర్టులో వాదనలు వినిపించాడు. ఆందోళన జరిగి రెండు వారాలు గడుస్తున్నా, ఈ ర్యాలీ నిర్వహించిన వారిపై చర్యలు తీసుకోలేదని, జవాబుదారీతనం కొరవడిందని రిజ్వాన్ పిటిషన్‌లో పేర్కొన్నాడు. ఇప్పటికీ నిర్వాహకులు మీడియాలో రెచ్చగొట్టే ప్రకటనలు చేస్తున్నా రని, వారిపై చర్యలు తీసుకోవాలని తన పిటిషన్‌లో కోరాడు. దీనిపై విచారణ జరిపిన కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. “ఆందోళనల సందర్భంగా ఎవరైనా తప్పుడు ప్రచారం ద్వారా రాళ్లు రువ్వే చర్యలకు పాల్పడ్డా సరే.. విశాల దృక్ప థంతో ఆలోచించి, వారికి కౌన్సెలింగ్ ఇవ్వాలి. పరిస్థితి మరింత దిగజారకుండా చూడాలి. వారికి సలహా, కౌన్సెలింగ్ కావాలి. వారితో దూకుడుగా వ్యవహరిస్తే అది మరింత దిగజారి, ఇంకా హింసకు దారితీయవచ్చు. అలాంటిది జరగకుండా చూడాలి. వారితో జాగ్రత్తగా వ్యవహ రించాలి. దీంతో యువత హింసవైపు వెళ్లకుండా ఉంటారు. వారికి కౌన్సెలింగ్ ఇచ్చి, వారిని శాంతింపజేయడమే మంచిది. అందులో అత్యంత కీలకమైంది వారి వాదన వినడం. వారి ఆవేదన విని, ఎందుకు అరుస్తున్నారో అర్థం చేసుకో వాలి. కానీ, ఇదంతా శాంతి భద్రతల్ని పరిరక్షించే భద్రతా బలగాలకే వదిలే యాలి. మీకన్నా, మాకన్నా ఈ విష యంపై వారికే



ఎక్కువ తెలుసు” అంటూ సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. ఇదే సమ యంలో పార్లమెంట్ వైపు ఆందోళన కారులు దూకుడుగా వెళ్లడాన్ని కూడా కోర్టు ప్రశ్నించింది. ప్రజాస్వామ్యానికి పార్లమెంట్ దేవాలయం వంటిదని, అలాంటి దేవాలయం ధ్వంసం కాకుండా చూడాల్సిన బాధ్యత భద్రతా బలగాలపై ఉంటుందని కూడా కోర్టు వ్యాఖ్యానించింది.

## హర్మూజ్‌ను తెరుస్తారా..

# తీవ్ర దాడులను ఎదుర్కొంటారా?

**ఇరాన్‌కు డొనాల్డ్ ట్రంప్ వార్నింగ్**



అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇరాన్‌కు మరోసారి తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. హర్మూజ్ జలసంధిని సాధ్యమైనంత త్వరగా తెరవాలని, లేదంటే తీవ్రమైన దాడులు ఎదుర్కోవాల్సి ఉంటుందని వార్నింగ్ ఇచ్చారు. ఇరాన్‌తో తమ చర్చలు సానుకూలంగా సాగుతున్నా వాటిని ఆ దేశం బహిరంగంగా ఖండించడం ఆశ్చర్యకరంగా ఉందన్నారు. ఈసారి చర్చల నుంచి వెనక్కి తగ్గితే పరిణామాలు అత్యంత తీవ్రంగా ఉంటాయని టెహ్రాన్‌ను హెచ్చరించారు.రెండో ప్రపంచ యుద్ధం తర్వాత అతిపెద్ద దాడికి అమెరికా సిద్ధమవుతున్న సమయంలో ఇరాన్ తమను సంప్రదించి చర్చలకు రావాలని కోరిందని ట్రంప్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇరాన్ విషయంలో ఎలాంటి చర్యలు తీసుకో వాలనే దానిపై మరో 48 గంటల్లో స్పష్టత వస్తుందని తెలిపారు. టెహ్రాన్ అణ్వాయుధా లు కలిగి ఉండేందుకు అమెరికా ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోదని అధ్యక్షుడు పునరుద్ఘాటించారు. హర్మూజ్ జలసంధిలో నౌకల స్వేచ్ఛాయుత రాకపోకలకు సంబంధించి ఇరాన్, ఒమన్‌తో కలిసి తాము చర్చలు జరుపుతున్నామని అగ్రరాజ్యం వెల్లడించింది.దీనిపై ఒకట్రెండు రోజుల్లో ఒప్పందం కుదిరే అవకాశం ఉందని అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ తెలిపారు. అయితే ఈ ప్రకటనను ఇరాన్ ఖండించింది. ఒమన్‌తో తాము జరుపుతున్న చర్చల్లో అమెరికా భాగస్వామ్యం ఏమాత్రం లేదని తెలిపింది. తమ సార్వభౌమాధికారాన్ని, భద్రతా ప్రయోజనాలను కాపాడే కొత్త సముద్ర రవాణా విధానాన్ని ఏర్పాటు చేయడంపైనే ఈ చర్చలు సాగుతున్నాయని పేర్కొంది. ఈ పరిణామాల నేపథ్యంలో ట్రంప్ తాజా హెచ్చరికలు చేయడం చర్చనీయాంశంగా మారింది. దీంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు ఏ మలుపు తిరుగుతాయన్న దానిపై ఉత్కంఠ నెలకొంది.

# ఎల్‌నినో మరింత ఉధృతం

**ఆగస్టు, సెప్టెంబర్‌లో తీవ్రతరం**

**ప్రపంచ వాతావరణ సంస్థ హెచ్చరిక**

**నిప్పుల కొలిమిలా ఐరోపా**

**మండుతున్న అమెరికా**



**న్యూఢిల్లీ, ఆగస్టు 5:** సూపర్ ఎల్ నినో ప్రభావం రానున్న నెలల్లో మరింత ఉధృతం కానున్నది. ఆగస్టులో ఉష్ణోగ్రతలు మరింత తీవ్రమై అక్టోబర్ వరకు కొనసాగుతాయని నిపుణులు తెలిపారు. రానున్న వారాల్లో ఎల్ నినో తీవ్రతరం కావడంతో ఉష్ణోగ్రతలు మరింత పెరుగుతాయని ఐక్యరాజ్యసమితి ప్రపంచ వాతావరణ సంస్థ(డబ్ల్యూఎంఓ) పేర్కొంది. భారత్‌లో ఈ రుతుపవన కాలంలో వర్షపాత తీరును ప్రభావితం చేసే ప్రధాన కారకం ఎల్ నినో. రుతుపవన వర్షపాతం దీర్ఘకాల సగటు(ఎల్‌పీఏ)లో సుమారు 92 శాతంగా ఉంటుందని అంచనా వేసింది. ఇది సాధారణం కంటే తక్కువ వర్షపాతం ఉండే సీజన్‌ను సూచిస్తున్నది. మధ్య, దక్షిణ ద్వీపకల్ప ప్రాంతాలు, వాయువ్య భారత్‌లోని కొన్ని భాగాలు తేమ కొరత ప్రమాదంలో ఉన్నాయి. ఈశాన్యంలోని అస్సాం గత కొన్నేండ్లలో ఎన్నడూ లేని విధంగా తీవ్రమైన వరదలతో పోరాడుతున్నది.

### నిప్పుల కొలిమిలా ఐరోపా


ఎల్ నినో ప్రభావంతో ఐరోపా ఇప్పటికే అనేక వడగాలులను చవిచూసింది. భారత్‌లో రుతుపవన చక్రం దెబ్బతినగా ప్రపంచంలోని అనేక ఇతర ప్రాంతాలు తీవ్ర ఉష్ణోగ్రతలను ఎదుర్కొంటున్నాయి. రానున్న రోజుల్లో దీని ప్రభావం మరింత ఉగ్రరూపం దాల్చనున్నది. ఎల్ నినో కేవలం మన గుమ్మం వద్దే లేదు. అది మన ఇంటి లోపలకు వచ్చి ఉష్ణోగ్రతలను పెంచుతున్నది అని యూఎన్ సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్ అన్నారు. ఇది కేవలం ఆరంభం మాత్రమే అని హెచ్చరించిన ఆయన ఎల్ నినో మరింత బలపడుతున్నది. ఇప్పటికే అధిక ఉష్ణోగ్రతలు, వినాశకరమైన కార్చిచ్చులు, రికార్డు స్థాయి సముద్రపు వేడితో అట్టుడికిపోతున్న భూమికి ఇది మరింత ఆజ్యం పోస్తున్నది అని పేర్కొన్నారు. ముఖ్యంగా ఐరోపా అంతా ఒక నిప్పుల కొలిమిలా మారిపోయింది. ఫ్రాన్స్‌లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. పెద్ద ప్రాంతాలను కార్చిచ్చులు చుట్టు ముట్టాయి. బోర్డోలో చెలరేగిన ఒక భారీ అగ్నిప్రమాదం కారణంగా మెరుపులు, ఉరుములతో నిండిన ఒక మేఘం ఏర్పడింది. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత అత్యంత తీవ్రమైన అగ్నిప్రమాద సంక్షోభంగా పేర్కొంటూ ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మాక్రాన్ అత్యవసర పరిస్థితిని ప్రకటించడంతో 2 లక్షల మందికి పైగా ప్రజలు తమ ఇండ్లను వదిలి వెళ్లాల్సి వచ్చింది. డెన్మార్క్, జర్మనీ, పోలాండ్ దేశాలు కూడా అత్యధిక ఉష్ణోగ్రతలను నమోదు చేశాయి. జూలై చివరి నాటికి యూరోపియన్ యూనియన్ వ్యాప్తంగా 4.35 లక్షల హెక్టార్లకు పైగా భూమి అగ్నికి ఆహుతైంది. దీంతో ఇది రికార్డు స్థాయిలో అత్యంత తీవ్రమైన అగ్ని ప్రమాద కాలాలలో ఒకటిగా నిలిచింది.

### మండుతున్న అమెరికా

అమెరికాలో కూడా అధిక ఉష్ణోగ్రతలు, వేడి పరిస్థితులు నెలకొన్నాయి. ఉటాలోని సాల్ట్ లేక్ సిటీలో ఉష్ణోగ్రతలు 42.8 డిగ్రీల సెల్సియస్‌కు చేరుకున్నాయి. ఉత్తర కరోలినాలో ఉష్ణోగ్రతలు 41 డిగ్రీల సెల్సి యస్‌కు చేరాయి. పశ్చిమ, గ్రేట్ ప్లెయిన్స్ ప్రాంతాలను తీవ్రమైన వడగాలులు చుట్టు ముట్టగా దక్షిణ, మధ్య ప్రాంతాలలో ఈ సీజన్ ఆరంభంలోనే తీవ్రమైన కరువు ఏర్పడింది. కొలరాడో, ఇడాహూ, మోంటానా, నెవాడాలలో వేసవిలో పిడుగు పాట్లు, అగ్నిప్రమాదాలు సంభవించాయి.

## చంద్రుడిని ఢీకొన్న

## 4 టన్నుల బరువు ఉన్న స్పేస్‌ఎక్స్ రాకెట్ శకలం



**ఢిల్లీ:** అంతరిక్షంలో ఓ కీలక ఘటన చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. సుమారు 4 టన్నుల బరువున్న ‘స్పేస్‌ఎక్స్’ ఫాల్కన్–9 రాకెట్‌కు చెందిన పైభాగపు శకలం చంద్రుడిని ఢీకొన్నట్లు శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. దీనివల్ల భూమికి ఎటువంటి ప్రమాదం లేనప్పటికీ, చంద్రుడి ఉపరితలంపై మాత్రం భారీ గుంత ఏర్పడి ఉంటుందని నిపుణులు తెలిపారు. అమెరికా కాలమానం ప్రకారం గత ఏడాది జనవరిలో చంద్రుడిపైకి ల్యాండర్లను మోసుకెళ్లిన ఫాల్కన్–9 రాకెట్‌కు సంబంధించిన సెకండ్ స్టేజ్ శకలం నిర్దేశిత కక్ష్య నుంచి పక్కకు తప్పుకుంది. సూర్య కిరణాలు, గురుత్వాకర్షణ శక్తి ప్రభావాల కారణంగా ఈ శకలం క్రమంగా తన మార్గాన్ని మార్చుకుని చంద్రుడిని సమీపించిందని స్పేస్‌ఎక్స్ వర్గాలు వెల్లడించాయి. ఇది గంటకు సుమారు 8,690 కిలోమీటర్ల (5,400 మైళ్ళు) వేగంతో చంద్రుడి ఉత్తర గోళార్ధంలోని ఐన్‌స్టీన్ క్రెటర్ సమీపంలో జాబిల్లిని ఢీకొన్నట్లు అంచనా వేశారు. ఈ అనూహ్య పరిణామంపై నాసాతో పాటు పలు అంతరిక్ష పరిశోధనా సంస్థలు ప్రత్యేక దృష్టి సారించాయి. నాసాకు చెందిన ‘ల్యూనార్ రికాన్సజెన్స్ ఆర్బిటర్’ ప్రోబ్, సౌత్ కొరియాకు చెందిన ‘పాత్‌ఫైండర్’ ఆర్బిటర్లు.. శకలం పడిన ప్రాంతాన్ని ఫొటోలు తీసేందుకు సన్నద్ధమయ్యాయి.రాకెట్ శకలం చంద్రుడిని ఢీకొట్టిన కారణంగా ఏర్పడే ధూళి మేఘాలు, శిథిలాలను అధ్యయనం చేయడం ద్వారా భవిష్యత్తులో జాబిల్లిపై మానవ నివాసాలు ఏర్పాటు చేసే ప్రణాళికలకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. మరోవైపు ప్రస్తుతం భూమి చుట్టూ సుమారు 17,000 టన్నుల బరువున్న 46,000లకు పైగా అంతరిక్ష వ్యర్థాలు తిరుగుతున్నట్లు యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ ఆందోళన వ్యక్తం చేసింది. ఈ వ్యర్థాలు రోజురోజుకూ పెరిగిపోతే భవిష్యత్తులో పెను ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని కొందరు నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఏదేమైనప్పటికీ, ఈ ఘటన అంతరిక్ష ప్రయోగాల్లో వ్యర్థాల తొలగింపు, పర్యవేక్షణపై మరోసారి ఆలోచన రేకెత్తిస్తోంది.